



# అక్షర రేఖ

తెలుగు దినపత్రిక

Simultaneously Published from Adilabad

RNI NO. TELTEL/2012/44706

శుక్రవారం 17 అక్టోబర్ 2025 | Akshara Rekha Telugu Daily | వెల : రూ.2/- | సంపుటి : 13 | సంపుటి : 313 | పేజీలు : 8

# 50 శాతం మించొద్దు



- బీసీ కోటాపై రాష్ట్ర ప్రభుత్వానికి చుక్కెదురు
- తేల్చిచెప్పిన సుప్రీంకోర్టు.. 42% బీసీ కోటాపై రాష్ట్ర ప్రభుత్వానికి చుక్కెదురు
- జీవో 9పై హైకోర్టు విధించిన స్టే ఎత్తివేతకు నిరాకరణ.. రాష్ట్ర ప్రభుత్వం వేసిన పిటిషన్ కొట్టివేత
- షెడ్యూల్డ్ ఏరియాల్లోనే కోటా పెంపు మినహాయింపులు ఉన్నాయన్న సుప్రీం
- రిజర్వేషన్లను నిర్ణయించుకునే పూర్తి అధికారం తమకుందన్న సర్కారు
- డెడికేటెడ్ కమిషన్ సిఫార్సుల మేరకే పెంచామని వెల్లడి.. గవర్నర్, రాష్ట్రపతి వద్ద బిల్లులు పెండింగ్‌లో ఉండటం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని వాదన
- బిల్లును కాకుండా దాని ఆధారంగా జారీ చేసిన జీవోను సవాల్ చేయడం సరికాదని వెల్లడి
- జనరల్ ఏరియాల్లో 50% పరిమితిని దాటడానికి వీల్లేదన్న ప్రతివాదులు

**న్యూఢిల్లీ**

బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వానికి చుక్కెదురైంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ జారీ చేసిన జీవో 9పై హైకోర్టు ఇచ్చిన స్టేను సవాల్ చేస్తూ దాఖలుచేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. గురువారం ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం ప్రభుత్వ వాదనలతో ఏకీభవించలేదు. రిజర్వేషన్ల పెంపునకు మినహాయింపులు కేవలం షెడ్యూల్డ్ ఏరియాల్లోనే ఉన్నాయని గుర్తుచేస్తూ, 50 శాతం పరిమితిని మించరాదని స్పష్టం చేసింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వానికి గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లయింది. తెలంగాణ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపిస్తూ, రిజర్వేషన్లను నిర్ణయించుకునే పూర్తి అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందన్నారు. అత్యంత శాస్త్రీయంగా, దేశంలో ఎక్కడా లేనివిధంగా కుల సర్వే నిర్వహించామని తెలిపారు. సుప్రీంకోర్టు నిర్దేశించిన 'ట్రిపుల్ టెస్ట్'నిబంధనలకు అనుగుణంగా, డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేసి, ఇంటింటికీ తిరిగి సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలపై సమగ్రంగా, శాస్త్రీయంగా సర్వే జరిపామని తెలిపారు. 94 వేల ఎన్యూమరేషన్ బ్లాక్‌లలో లక్షలాది మంది సమాచారాన్ని సేకరించి, బీసీ జనాభా డేటా ఆధారంగానే కమిషన్ సిఫార్సుల మేరకు రిజర్వేషన్లు పెంచామని వివరించారు. ఈ సందర్భంగా ఇందిరా సహానీ కేసులో తీర్పును సింఘ్వీ ఉటంకించారు. డేటా బేస్ ఆధారంగా, అసాధారణ పరిస్థితుల్లో రిజర్వేషన్లు 50% మించి పెంచుకునే సౌలభ్యం ఉందని 9 మంది న్యాయమూర్తుల - మిగతా 2లో



## మావోయిస్టు అగ్రనేత ఆశన్న లొంగుబాటు

- మావోయిస్టు కీలక నేత, కేంద్ర కమిటీ సభ్యుడు ఆశన్న లొంగుబాటు
- అభయ్ లొంగిపోయిన మరుసటి రోజే ఈ కీలక పరిణామం
- ఛత్తీస్‌గఢ్‌లో ఒకేరోజు 78 మంది మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి
- చంద్రబాబు, మాధవరెడ్డిలపై దాడుల్లో ఆశన్న కీలక పాత్ర
- ప్రభుత్వ చర్యలతోనే మావోయిస్టుల్లో మార్పు వస్తోందన్న అమిత్ షా



## ట్రంప్-మోదీ మధ్య సంభాషణ జరగనేలేదు

- రష్యా చమురు అంశంపై విదేశాంగ శాఖ
- రష్యా నుంచి చమురు కొనుగోలును నిలిపేసేందుకు మోదీ అంగీకరించారన్న ట్రంప్
- అలాంటి చర్చ జరగలేదన్న విదేశాగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్
- ఇప్పటికే కేంద్రం స్పష్టతనిచ్చిందని వెల్లడి

## హెచ్-4 వీసాదారులకు భారీ ఊరట


- హెచ్-4 వీసాదారుల ఉద్యోగ హక్కుపై అమెరికా సుప్రీంకోర్టు కీలక నిర్ణయం
- 'సేవ్ జాబ్స్ యూఎస్ఏ' దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించేందుకు నిరాకరణ

# పార్టీపరంగా 42శాతం

- స్థానిక ఎన్నికల నిర్వహణపై ముందుకు వెళ్లాలని సర్కారు నిర్ణయం!
- కోర్టు తీర్పుల నేపథ్యంలో పునరాలోచన
- న్యాయ నిపుణులతో చర్చించి ముందడుగు
- ఎన్నికలకు వెళ్లడానికే మెజారిటీ మంత్రుల ఓటు
- 19న టీపీసీసీ పీఏసీ భేటీ.. తుది నిర్ణయం
- 23న మళ్లీ క్యాబినెట్.. అధికారిక ప్రకటన!?
- సుప్రీంకోర్టు ఆదేశాల వివరాలు అందాక నిర్ణయం: మంత్రి పొంగులేటి

**హైదరాబాద్**

బీసీ రిజర్వేషన్ల పెంపునకు సంబంధించి దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సుప్రీం కోర్టు కొట్టివేయడంతో ప్రభుత్వం పునరాలోచనలో పడింది. ప్రస్తుత పరిస్థితుల్లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ అనివార్యం కావడంతో పార్టీపరంగా బీసీలకు 42 శాతం సీట్లు ఇస్తామని ప్రకటించి ఎన్నికలకు వెళ్లాలని సూత్రప్రాయంగా నిర్ణయించింది. దీనిపై - మిగతా 2లో





## స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత

- క్యాబినెట్ భేటీలో కీలక నిర్ణయం
- 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

## ఓటర్ల జాబితాపై జోక్యం చేసుకోలేం

- బీఆర్ఎస్ పిటిషన్‌పై తేల్చిచెప్పిన హైకోర్టు
- ప్రత్యేక ఉత్తర్వులు ఇవ్వాల్సిన అవసరం లేదని వెల్లడి
- వాదనలు ముగించిన ధర్మాసనం

## ఉప ఎన్నికలో సీపీఎం మద్దతు కోరిన కాంగ్రెస్



**హైదరాబాద్**

అధికార కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సీపీఎం మద్దతు కోరింది. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ గురువారం ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సీపీఎం రాష్ట్ర కార్యాలయానికి వెళ్లి ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డిలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, బీసీ రిజర్వేషన్ల అంశాలపై చర్చించారు. ఈ నెల 20న జరిగే సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో చర్చించి కాంగ్రెస్‌కు మద్దతుపై నిర్ణయం తీసుకుంటామని సీపీఎం నాయకులు తెలిపారు. కాగా బీసీ రిజర్వేషన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసి, ప్రధాని మోదీ - మిగతా 2లో

# మోదీ పాలనలో.. దేశం అస్తవ్యస్తం

- పెచ్చరిల్లుతున్న నిరుద్యోగం.. యువశక్తి నిర్వీర్యం
- సెప్టెంబర్ నెలలో 5.2 శాతానికి నిరుద్యోగిత రేటు
- వచ్చే 90 రోజుల్లో 50 వేల మంది టెకీలపై వేటు!
- పింఛన్ సూచీలో డీ-గ్రేడ్‌తో అట్టడుగున భారత్
- ఏకంగా 13 నెలల గరిష్ఠానికి చేరిన వాణిజ్య లోటు
- 4 నెలల్లో యూఎస్‌కు 37.5% తగ్గిన ఎగుమతులు

5



# 2025 26 విద్యా సంవత్సరానికి కొత్త మెనూ

జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

**జోగులాంబ గద్వాల, అక్టోబర్ 16 (అక్షర రేఖ) :** 2025 - 26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఎస్.సి., ఎస్.టి., బి.సి. ప్రీ-మెట్రిక్ హాస్టళ్లలో కొత్త మెనూను గురువారం ఐడిఓసి ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ఎస్.సి., ఎస్.టి., బి.సి. ప్రీ-మెట్రిక్ హాస్టళ్లలో 2025 26 విద్యా సంవత్సరానికి కొత్త,పోషకాహార మెనూ అమలులోకి వచ్చిందని తెలిపారు. మంచి ఆహారం,మంచి ఆరోగ్యం, మంచి విద్య ఈ మూడు ఒకదానికొకటి విడదీయరాని అంశాలు అని,విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి నాణ్యమైన ఆహారం అందించడం ప్రభుత్వ అత్యంత ప్రాధాన్య లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి శారీరక, మానసిక అభివృద్ధికి తోడ్పడే విధంగా నిత్య ఆహారంలో పోషక పదార్థాలు ఉండేలా కొత్త మెనూను రూపొందించామని తెలిపారు. పిల్లల శ్రేయస్సు దృష్ట్యా ఆహారంలో నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని, వంటశాలల్లో పరిశు భ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు. హాస్టళ్లలో వండే ప్రతి భోజనం తాజా పదార్థాలతో సిద్ధం చేయాలని, విద్యార్థులకు భోజనం సమయానికి అందించాలని అధికారులకు సూచించారు. హాస్టల్ వంటగదులు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా పర్యవేక్షణ జరగాలని, నీటి వనరులు,




నిల్వ ప్రదేశాలు శుభ్రంగా ఉంచాలని ఆయన అన్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, ఆహారంలో ఎటువంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి అక్బర్ పాషా, ఈ.డి ఎస్సీ కార్పొరేషన్ సుషిత, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి,సాయిబాబా ఆలయాల్లో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమం లో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ అక్టోబర్ 16** జూబ్లీహిల్స్ జీటిఎస్ రోడ్ లోని అయ్యప్ప స్వామి దేవాలయం లో అయ్యప్ప స్వామి,సాయిబాబా స్వామి వార్లను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు దర్శించుకున్నారు.. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గెలుపును కాంక్షిస్తూ స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్దే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ని గెలిపిస్తుందన్నారు


## ట్రాఫిక్ రూల్స్ మరియు సైబర్ క్రైమ్స్ పై ఓల్డ్ హై స్కూల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



**జగిత్యాల జిల్లా అక్టోబర్16 అక్షర రేఖ న్యూస్** సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ఆదేశాల మేరకు స్థానిక ఓల్డ్ హై స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ మరియు సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ మాట్లాడుతూ విద్యార్థులు 18 సంవత్సరాలు దాటిన తరువాత డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని వాహనాలు నడపాలని అదేవిధంగా హెల్మెట్ ధరించాలని కారులో వెళ్లేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని ట్రాఫిక్ సిగ్నల్స్ పై అవగాహన కల్పించారు అదేవిధంగా టౌన్ ఎస్ఐ రవి కిరణ్ మాట్లాడుతూ విద్యార్థులు గుర్తుతెలియని వ్యక్తుల ఫోన్ నుండి నుండి వచ్చిన లింకులు ఓపెన్ చేయవద్దని విద్యార్థులు ఫోటోలు స్టేటస్ లో గాని ఇంస్టాగ్రామ్ లో గాని పోస్ట్ చేయకూడదని పోస్ట్ చేసిన పక్షంలో ఏఐ ద్వారా మార్ఫింగ్ చేసి బ్లాక్మెయిల్ చేసే అవకాశం ఉన్నందున ఫోటోలు పోస్ట్ చేయొద్దని వారన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సూర్య ప్రకాష్ పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు ఉపాధ్యాయులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకెనపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల స్లాబ్ పనులకు శుభారంభం

ప్రజా సేవలో ముందుండే నాయకుడు గాదె సుధాకర్



**అక్షర రేఖ గోదావరిఖని/పెద్దపల్లి, అక్టోబర్ 16(జిల్లా ప్రతినిధి నాగండ్ల రవికుమార్):** రామగుండం నియోజకవర్గంలోని అంతర్గం మండలం ఆకెనపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల స్లాబ్ పనులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ మండల కోఆర్డినేటర్ గాదె సుధాకర్ శుభారంభం చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి సంకల్పం మేరకు, రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల ప్రకారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా బరిగల స్రవంతి సతీష్, శ్రీరాముల విజయ సత్తయ్యల ఇళ్ల స్లాబ్ పనులు ప్రారంభించబడ్డాయి. సుధాకర్ ప్రజల అభివృద్ధి, గృహనిర్మాణం, పేదల సంక్షేమం పట్ల ఎల్లప్పుడూ శ్రద్ధ చూపుతూ, ప్రజలతో కలసి పనిచేసే నాయకుడిగా నిలిచారు. ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ప్రియశిష్యుడైన గాదె సుధాకర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సంకల్పాన్ని గ్రామస్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నారు. గ్రామ అభివృద్ధి, సామాజిక సేవ, ప్రజా సంక్షేమం పట్ల ఆయన చూపుతున్న అంకితభావం ఆకెనపల్లి ప్రజల్లో విశేష ఆదరణ పొందుతోంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మద్రి రాజకుమార్, మాజీ సర్పంచ్ గంగాధర్ శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంతిని మహేందర్, మహిళా నాయకురాళ్లు ఐలవేణి అనసూర్య, పిట్టల మంజుల, ఐలవేణి లక్ష్మి, ఐలవేణి రమ, బరిగల గట్టయ్య, మేస్త్రి సున్నం కనుకయ్య మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కి భారీ షాక్...

కాంగ్రెస్ లోకి మాజీ సింగిల్ విండో చైర్మన్ సంకాపురం రాముడు

జోగులాంబ గద్వాల, అక్టోబర్ 16(మెట్రో న్యూస్) : జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగల నుంది. ఐజ మండలం మాజీ సింగిల్ విండో చైర్మన్ సంకాపురం రాముడు ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీన కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతోంది. మాజీ సింగిల్ విండో చైర్మన్ సంకాపురం రాముడు ప్రజా నాయకుడిగా మండలంలోని అన్ని గ్రామాలలోని ప్రజలతో కలిసి పోయే నాయకుడు. సంకాపురం రాముడంటే ఈ ప్రాంతంలో మంచి పేరు సంపాదించుకున్నారు. సంకాపురం రాముడు తోపాటు ఆ ప్రాంతంలోని మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ సింగిల్ విండో డైరెక్టర్లు ఆయా సంఘాల నాయకులతో కలిపి దాదాపురు రెండువేల మంది కార్యకర్తలతో పెద్ద ఎతపెద్దకాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారు. అందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆయన అనుచరులు తెలిపారు. జోగులమ్మ గద్వాల జిల్లా కేంద్రంలో 17వ తేదీ శుక్రవారం సాయంత్రం మూడు గంటలకు అయ్యప్ప స్వామి దేవాలయం నుండి కాంగ్రెస్ పార్టీ



కార్యాలయం వరకు బైక్ ర్యాలీ ద్వారా అక్కడికి చేరుకుంటున్నట్లు మాజీ సింగిల్ విండో చైర్మన్ సంకాపురం రాముడు తెలిపారు. అలంపూర్ నియోజకవర్గంలోని ఐజ మండలం అభివృద్ధి కోసం, ఐజ నియోజకవర్గ కోసం కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు సంకాపురం రాముడు తెలిపారు. నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు ఈ కార్యక్రమంలో భాగస్వాములై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సంకాపురం రాముడు కాంగ్రెస్ పార్టీలో చేరనుండడంతో ఐజ మండలంలో కోలాహలం నెలకొంది.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించండి..

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ అక్టోబర్ 16** జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగళరావు నగర్ డివిజన్ లోని శ్రీనివాస్ నగర్ వెస్ట్ లో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు..ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించి అభివృద్ధి కి పట్టం కట్టాలని కోరారు.. బస్తీలో తిరుగుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ ని గెలిపించాలని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.

# ఆలంపూర్ అభివృద్ధికి రూ.కోటి కేటాయించాలి


కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రాజు

**జోగులాంబ గద్వాల, అక్టోబర్ 16 (అక్షర రేఖ) :** ఆలంపూర్ పట్టణ అభివృద్ధికి కోటి రూపాయలు కేటాయించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రాజు కోరారు. సంత మార్కెట్ దళితవాడ పక్కన ఉన్న మురుగునీటి గుంతను పూర్చాలని, అక్బర్ పేట వీధిలో సిసి రోడ్డు మురికి కాలువలు నిర్మించాలని, నిరుపేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ గురువారం మున్సిపల్ కార్యాలయం ఎదుట కెవిపిఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ కమిషనర్ శంకర్ కు అందజేశారు. ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు మాట్లాడుతూ అల్లంపూర్ పట్టణ అభివృద్ధికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక నిధుల నుండి అదనంగా ఏడాదికి కోటి రూపాయల చొప్పున ఐదేళ్లు కేటాయించాలని అన్నారు. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా అల్లంపూర్ అభివృద్ధి కావడం లేదని అన్నారు. టౌన్ లో పరిసరాలు పరిశుభ్రంగా లేవని చెత్త కుండీలు నిండిన తీసే పరిస్థితి లేదని సామూహిక మరుగుదొడ్లు ఉండడంవల్ల దుర్గంధం దుర్వాసన వెదజల్లుతుందని అన్నారు. టౌన్ మధ్యలో 7 వందల మీటర్ల పరిధిలో కందకం ఉండడం వల్ల మురుగునీరు చేరి కంపా చెట్లు మొలిచి సంత మార్కెట్ పెద్ద దర్గా అక్బర్ పేట వీధులలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి కందకంలో ఉన్న మురుగునీరు బయటకు పంపాలని కంపచెట్లు తొలగించాలని కోరారు. అక్బర్ పేట వీధిలో వర్షం నీళ్ళు రోడ్డుపై నిలిచి దుర్వాసనతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని సిసి రోడ్డు వేసి రోడ్డుకు ఇరువైపులా మురికి కాలువలు నిర్మించాలని కోరారు. సంత మార్కెట్ దళితులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని న్యూ ప్లాట్స్ కాలనీ దళితులకు




స్మశాన స్థలం లేక రెండు కిలోమీటర్ల పరిధిలో ఉన్న తుంగభద్ర నది ఒడ్డుకు మృతదేహాలను తీసుకుపోలేక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.వారికి అక్కడే స్మశాన స్థలం కేటాయించాలని కోరారు. సంతోష్ నగర్ దళితవాడ పక్కన ఉన్న స్మశానానికి సీసీ రోడ్డు వేయాలని అన్నారు. ఆదాయం తక్కువ ఖర్చు ఎక్కువ ఉన్న అల్లంపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి నోచుకోవడం లేదని మున్సిపల్ కార్మికులకు రెగ్యులర్ గా జీతాలు కూడా ఇచ్చే పరిస్థితి లేదని నాలుగు నెలలకు ఒక్కసారి ఇస్తున్నారని అన్నారు. గత 20 నెలలుగా 22 మంది మున్సిపల్ కార్మికులకు పిఎఫ్ డబ్బులు వారి ఖాతాలో జమ చేయడం లేదని అన్నారు. దయనీయమైన పరిస్థితిలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న అల్లంపూర్ మున్సిపాలిటీకి జిల్లా కలెక్టర్ ప్రత్యేక నిధుల నుండి కోటి రూపాయలు కేటాయించి అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు. గత ఐదేళ్లుగా మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న 16 మందిని కార్మికులుగా గుర్తించాలని అన్నారు. ధర్నాకు ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆశన్న మద్దతుగా మాట్లాడారు. కార్యక్రమంలో కెవిపిఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి, టౌన్ కార్యదర్శి అయ్యప్ప, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు ఆలీ అక్బర్, కెవిపిఎస్ నాయకులు మౌలాలి, సిద్దయ్య, నరసింహ, పుల్లన్న, సుంకన్న, నాగన్న, రాజు, వెంకటేశ్వర్లు, విశ్వం తదితరులు పాల్గొన్నారు.

## లీడర్ ఫౌండేషన్ అవార్డు అందుకున్న ఎక్సలెంట్ గ్రూప్ చైర్మన్



**మణుగూరు అక్టోబర్ 16 (అక్షర రేఖ)** భారత రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతి సందర్భంగా హైదరాబాదులోని రవీంద్ర భారతి లో లీడ్ ఇండియా అవార్డుల ప్రధానోత్సవం జరిగింది. బెస్ట్ టీచర్స్ అవార్డుగా మణుగూరు ఎక్సెంట్ పాఠశాల సంస్థల చైర్మన్ యూసఫ్ షరీఫ్ అవార్డును తెలంగాణ గవర్నర్ విష్ణు దేవ వర్మ చేతుల మీదుగా అందుకున్నారు. ఎక్సెంట్ విద్యా సంస్థలను ఏజెన్సీ ప్రాంతంలో స్థాపించి ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్ది ఉన్నత శిఖరాలను అధిరోహించడంలో ఎంతో కృషి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఏ ఆన్ అడ్వైజర్ గవర్నమెంట్ ఆఫ్ ఏపీ జి.సతీష్ రెడ్డి, ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ ఎం కొమరయ్య, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎం అంజిరెడ్డి, సిఎండి జి రామ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంద్‌కి ఎన్.ఫ్.ఐ.డబ్ల్యు మద్దతు

బీజేపీ ఎంపీలు రాజీనామాచేయాలని డిమాండ్

బీసీ రిజర్వేషన్ల రద్దు యత్నాలను వ్యతిరేకిస్తూ తీవ్ర విమర్శలు

**అక్షర రేఖ గోదావరిఖని/పెద్దపల్లి, అక్టోబర్ 16 (జిల్లా ప్రతినిధి నాగండ్ల రవికుమార్):** భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్.ఫ్.ఐ.డబ్ల్యు) రామగుండం నగర సమితి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కేంద్ర బీజేపీ మోడీ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను రద్దు చేసే కుట్రలు పన్నుతోందని తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా ఎన్.ఫ్.ఐ.డబ్ల్యు పెద్దపల్లి జిల్లా గౌరవాధ్యక్షురాలు మడికొండ ఓదమ్మ, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు విజయలక్ష్మి, ఆసాల రమ, ఉపాధ్యక్షురాలు యాసర్ల తిరుమల, నగర నాయకులు రాళ్ల గోసిక రాజేశ్వరి, దుబాసి రేణుక, చింతల సుజాత, కటుకూరి భాగ్యలక్ష్మి, ఎం.డి. నస్రిన్ తదితరులు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం అగ్రకుల దురహంకారంతో బీసీ రిజర్వేషన్లను బలహీనపర్చే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో 42 బీసీ రిజర్వేషన్ సాధన కోసం బీసీ జేఏసీ పిలుపునిచ్చిన ఈనెల 18న బంద్‌కి ఎన్.ఫ్.ఐ.డబ్ల్యు మద్దతు ప్రకటించారు. వారు మాట్లాడుతూ... "అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించిన 42 రిజర్వేషన్ బిల్లును గవర్నర్, రాష్ట్రపతి ఆమోదించి ఉంటే హైకోర్టు దాన్ని కొట్టివేసేది కాదు. దీనికి పూర్తి బాధ్యత బీజేపీదే. ప్రజలు బీజేపీని గద్దె దించాలని సమయం ఆసన్నమైంది," అన్నారు. అలాగే, రాష్ట్రంలో ఉన్న 8 మంది బీజేపీ ఎంపీలు బీసీలకు 42 రిజర్వేషన్ అమలు చేయాలని కేంద్రాన్ని ఒప్పించకపోవడం సిగ్గుచేటు అని వ్యాఖ్యానించారు. వెంటనే బీజేపీ ఎంపీలు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బంద్ విజయవంతం కావడానికి ఎన్.ఫ్.ఐ.డబ్ల్యు తమ మద్దతుతోపాటు ప్రత్యక్షంగా పాల్గొంటామని తెలిపారు. పార్టీలకతీతంగా అన్ని వర్గాల బీసీలు పెద్ద సంఖ్యలో పాల్గొని బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## క్యాట్ లెవెల్ ఫలితాలలో సత్తా చాటిన శ్రీ చైతన్య విద్యార్థులు



**మణుగూరు అక్టోబర్ 16 (అక్షర రేఖ)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం గుట్ట మల్లారంలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు క్యాట్ లెవెల్ బి 1 ఫలితాలలో అద్భుత ప్రతిభ కనపరిచారు గత సెప్టెంబర్ లో జరిగిన క్యాట్ (నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్) పరీక్షల్లో 49 మంది విద్యార్థులు లెవెల్ బి2 కి ఎంపికయ్యారని ఆ పాఠశాల ప్రిన్సిపల్ జనార్ధన్ తెలిపారు ప్రతిభ చాటిన విద్యార్థులకు గురువారం ఆయన పాఠశాలలో అభినందించి సర్టిఫికెట్స్ అందించి మాట్లాడారు మ్యాట్ 17 మంది ప్యాటు లో 10 చాట్ 22 మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారని తెలిపారు ఎలాంటి పరీక్షల్లోనైనా శ్రీ చైతన్య విద్యార్థులు ముందుంటారని భవిష్యత్తులో మరిన్ని మంచి ఫలితాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య అకాడమిక్ గ్రీన్ భాస్కర్ రెడ్డి సి బ్యాచ్ ఇంచార్జ్ కొమరయ్య విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# మిత్ర మండలి'కి ఫ్యామిలీతో రండి.. అందరినీ మనస్ఫూర్తిగా నవ్విస్తాం..

ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్‌లో బన్నీ వాస్ బీవీ వర్క్స్ బ్యానర్ మీద బన్నీ వాస్ సమర్పణలో సప్త అశ్వ మీడియా వర్క్స్ మీద కళ్యాణ్ మంతెన, భాను ప్రతాప, డా. విజేందర్ రెడ్డి తీగల నిర్మించిన చిత్రం 'మిత్ర మండలి'. ఈ మూవీలో ప్రియదర్శి, నిహారిక ఎన్ ఎం హీరో హీరోయిన్లుగా నటించారు. ఈ సినిమాకు విజయేందర్ దర్శకత్వం వహించారు. బ్రహ్మానందం, వెన్నెల కిషోర్, సత్య, విష్ణు ఓయి, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా, విటివి గణేష్ ముఖ్య పాత్రలు పోషించిన ఈ చిత్రాన్ని అక్టోబర్ 16న విడుదల చేస్తున్నారు. ఇక కంటెంట్ మీదున్న నమ్మకంతో అక్టోబర్ 15న సాయంత్రం ప్రీమియర్లతో ఆడియెన్స్ ముందుకు వచ్చారు. ప్రీమియర్ల ప్రదర్శన కంటే ముందు చిత్రయూనిట్ ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించింది. ఈ ఈవెంట్‌లో.. బన్నీ వాస్ మాట్లాడుతూ .. "మిత్ర మండలి' ప్రీమియర్లకు మంచి స్పందన వస్తోంది. డిమాండ్ పెరుగుతుండటంతో స్క్రీన్లను పెంచుకుంటూ వెళ్తున్నాం. సెకండ్ షోలకి కూడా డిమాండ్ పెరిగింది. విజయవాడ, వైజాగ్‌లోనూ ప్రీమియర్లకు డిమాండ్ పెరిగింది. ప్రీమియర్లతో వచ్చే మౌత్ టాక్‌తో మరింత ప్రయోజనం చేకూరుతుందని మేం భావిస్తున్నాం. దీపావళి పండుగ 21 అయితే.. నవ్వుల పండుగ మాత్రం ఈ రోజు సాయంత్రం మా ప్రీమియర్లతో స్టార్ట్ అవుతుంది. అందరూ ఫ్యామిలీతో సినిమాకు రండి.. అందర్నీ హాయిగా నవ్వించి బయటకు పంపిస్తాం. మనస్ఫూర్తిగా నవ్విస్తామని మాత్రం చెప్పగలను. ఇప్పటి వరకు అయితే మేం మంచి చిత్రాన్ని తీశామని అనుకుంటున్నాం. ఈ మూవీ కోసం పని చేసిన నా టీంకు థాంక్స్. ఇప్పటి వరకు సహకరించిన మీడియాకి థాంక్స్' అని అన్నారు. ప్రియదర్శి మాట్లాడుతూ .. "మిత్ర మండలి' అందరినీ నవ్వించేలా ఉంటుంది. మీమర్స్, ఆడియెన్స్‌కి చాలా కంటెంట్ ఇస్తాం. ఓ కొత్త కంటెంట్‌తో అందరి ముందుకు రాబోతోన్నాం. ఇక ఇందులో నేను డ్యాన్స్ మూమెంట్స్ కూడా చేయాల్సి వచ్చింది. ఇందులో మేం ఏం చేసినా కూడా సినిమా, స్క్రిప్ట్‌కు తగ్గట్టే ఉంటుంది. బన్నీ వాస్ గారు ఎప్పుడూ సినిమా కోసం తపిస్తూనే ఉంటారు. పది రోజుల నుంచి నిద్ర లేకుండా ఈ మూవీ కోసం పని చేస్తున్నారు. బన్నీ వాస్ గారిని చూసి నేను చాలా నేర్చుకున్నాను. ఈ మూవీకి అసలు సిసలు హీరో ఆయనే' అని అన్నారు. నిహారిక ఎన్ ఎం మాట్లాడుతూ .. "మిత్ర మండలి' లాంటి చిత్రంలో నాకు ఇంత మంచి పాత్రను ఇచ్చిన టీంకు థాంక్స్. అసలు నన్ను ఇలాంటి పాత్రలో ఊహించి, తీసుకున్న డైరెక్టర్‌కు థాంక్స్. తెలుగులో ఇదే నాకు మొదటి చిత్రం. సాయంత్రం ప్రీమియర్లు పడుతున్నాయి. ఎలాంటి ఫలితం వస్తుందో అని నేను ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. సినిమా పెద్ద హిట్ అవ్వాలని, అందరికీ మంచి పేరు రావాలని ఈరోజు దేవుడికి వంద సార్లు దండం పెట్టుకుని ఉంటాను' అని అన్నారు. దర్శకుడు విజయేందర్ మాట్లాడుతూ .. "మిత్ర మండలి' స్క్రిప్ట్ రాసుకున్నప్పుడే.. ఏ పాత్ర ఎలా ప్రవర్తించాలి?.. ఎలా మాట్లాడాలి? అన్నది రాసుకున్నాను. నాకు మొదటి సినిమా కావడం, ఇంత మందిని హ్యాండిల్ చేయడం కాస్త ఇబ్బందిగానే అనిపించింది. కానీ నాకు బన్నీ వాస్ గారు మాత్రం చాలా సహకరించారు. ఈ కార్యక్రమంలో మీడియా సంధించిన పలు ప్రశ్నలకు చిత్రయూనిట్ సమాధానాలు ఇచ్చింది. ఈ క్రమంలో బన్నీ వాస్ ఏం చెప్పారంటే..? లి 'మిత్ర మండలి' ట్రైలర్ ఓ వర్గానికి బాగా నచ్చింది. మా మూవీ కంటెంట్ మీదున్న నమ్మకంతో ప్రీమియర్లు వేయాలని అనుకున్నాం. బుధవారం సాయంత్రం ప్రీమియర్లు వేస్తున్నా కూడా మంచి స్పందన వస్తోంది. చాలా వరకు అన్ని చోట్లా షోలు ఫుల్ అవుతున్నాయి. ఒక షో ఫుల్ అవుతూ ఉంటే.. ఇంకో షోని ఓపెన్ చేస్తున్నాం. ప్రీమియర్లతో రిస్క్ కూడా ఉంటుంది. ఆ రిస్క్‌ని కూడా నేను తీసుకునేందుకు సిద్దంగా ఉన్నాను. లి 'మిత్ర మండలి' మీద కావాలనే నెగెటివ్ క్యాంపైన్ చేస్తున్నారు. టీంలో చాలా మంది నిద్రలు లేకుండా పని చేస్తున్నారు. మేం ఇంత కష్టపడి మూవీని తీస్తుంటే కావాలని కొంత మంది అలా నెగెటివ్ ప్రచారం చేస్తున్నారు. ఇలాంటివి చేస్తున్నారని మన అందరికీ తెలుసు. కానీ మనలో ఎవ్వరూ మాట్లాడటం లేదు. అందుకే నేను అలా కాస్త గట్టిగా, ఎమోషనల్‌గా రెస్పాండ్ అయ్యాను. అలా నేను మాట్లాడిన తరువాత చాలా మంది ఫోన్ చేసి 'చాలా బాగా మాట్లాడావ్' అని అన్నారు. లి బయటి వ్యక్తులు వచ్చి నిర్మాతలను అప్రోచ్ అవుతున్నారని తెలిసింది. కొంత మంది నిర్మాతలు తెలిసో తెలియక ఇలాంటి నెగెటివ్ క్యాంపైన్‌లను సపోర్ట్ చేస్తున్నారు. పక్క సినిమాని తొక్కాలని చూడటం మాత్రం చాలా తప్పు. రాజకీయాల్లో ఇలాంటి



ఎత్తుగడలు మామూలే. కానీ ఇండస్ట్రీలో ఇలాంటివి చేయడం తప్పు. మంచి సినిమాలు ఎప్పుడూ ఆడతాయి. ఒక మూవీని తొక్కితేనే ఇంకో మూవీ ఆడుతుంది అని అనుకోవడం మూర?త్వం. లి నా చేతిలో ఉన్న థియేటర్లకి కూడా మిగిలిన చిత్రాలకు ఛాన్స్ ఇచ్చాను. నా మూవీని రెండు షోలు వేస్తే.. మిగతా చిత్రాలకు రెండు షోలు ఇస్తున్నాను. అన్ని సినిమాలు బాగుండాలి.. అన్ని చిత్రాలు ఆడాలన్నదే నా ఉద్దేశం. లి విజయేందర్ కథ చెప్పిన నాలుగు గంటలు నేను నవ్వుతూనే ఉన్నాను. ఇక సినిమాలో యాడ్స్ అన్నీ పోను వాయిస్ ఓవర్, టైటిల్ నుంచి రెండు గంటల 12 నిమిషాలు కడుపుబ్బా నవ్విస్తాం. కొన్ని చోట్ల కొంత మంది మీద సెటైర్లు పడతాయి. ఏదో సరదాగా నవ్వించేందుకు మాత్రమే చేశాం. ఎవ్వరినీ కించపర్చాలని, ఇబ్బంది పెట్టాలని మాత్రం అలా చేయలేదు. విజయ్ చాలా బ్యాలెన్స్‌గా కథను రాసుకున్నారు. జడ్జ్ చేయకుండా ఈ మూవీని చూస్తే మాత్రం అందరికీ నచ్చుతుంది. లి 'మిత్ర మండలి' చిత్రానికి అనుకున్న దాని కంటే ఎక్కువే పెట్టాం. భారీ తారాగణం, వారి డేట్లు, మధ్యలో ఇండస్ట్రీలో స్ట్రైక్ ఇలా అన్నింటితో కలిపి బడ్జెట్ పెరిగింది. కానీ ఓ సినిమాని మనం ఎత్తుకున్న తరువాత ఎన్ని కష్టాలు ఎదురైనా కూడా పూర్తి చేయాలి. ఈ మూవీ అన్ని రకాలుగా మాకు లాభాల్ని తెచ్చి పెడుతుందని నమ్ముతున్నాను. లి బుక్ మై షోలోనూ ఇష్టమున్నట్టుగా రేటింగ్, లైక్స్ కనిపిస్తుంటాయి. ఎవరు లైక్ కొడుతున్నారు.. ఏ బేస్ మీద రేటింగ్ ఇస్తున్నారు? అన్న బేసిక్ ఇన్ ఫో కూడా ఉండదు. టికెట్ కొనుక్కునే ఫ్లాట్ ఫాం మీద కూడా ఇలాంటివి ఉంటే ఎలా? బాగున్న సినిమాకు మంచి రేటింగ్ వస్తే పర్లేదు.. కానీ బాగున్న మూవీకి కూడా ఇస్తే ఎలా? ఈ టాపిక్ మీద ఛాంబర్‌లోనూ చర్చించాం.

## కిష్టంపేట్ గ్రామంలో రాష్ట్ర కమిటీ సందర్శన



**రాయికల్ మండలం, గ్రామం కిష్టంపేట్ అక్టోబర్ 16 అక్షర రేఖ న్యూస్** మాలజంగం కుల మహేశ్వరుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ తాలుకా రాజేంధర్ ఆద్వర్యంలో రాష్ట్ర కమిటీ సభ్యులు రాయికల్ మండలం కిష్టంపేట గ్రామం లో పర్యటించారు కుల మహేశ్వరుల ప్రధాన సమస్య మాలజంగం కులం ధృవీకరణ సర్టిఫికేట్ విషయంలో చాలా ఇబ్బంది ఎదుర్కొంటున్నారు ఇట్టి విషయాన్ని రాష్ట్ర కమిటీ ద్వారా తెలంగాణ ప్రభుత్వం దృష్టి కి తీసుకువెళ్ళి ఈ సమస్య కి పరిష్కారం అయ్యే విధంగా తన వంతు గా ప్రయత్నం చేస్తా అని హామి ఇవ్వడం జరిగింది ఇట్టి సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులతో పాటు కిష్టంపేట మాలజంగం కుల మహేశ్వరులు పాల్గొన్నారు

## జగిత్యాల సిగ్మా హాస్పిటల్ లో వ్యక్తి మృతిపై హాస్పిటల్ యాజమాన్యాన్ని విచారించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ



**జగిత్యాల, అక్టోబర్16, అక్షరరేఖ న్యూస్** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన బైరి లక్ష్మణ్ అనే వ్యక్తి ఆగస్టు 23వ తేదీన జగిత్యాలలోని సిగ్మా హాస్పిటల్ లో హృదయ సంబంధ వ్యాధితో చికిత్స తీసుకుంటూ మృతి చెందాడు. దీనికి సంబంధించి జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాసు ను ఎంక్వైరీ ఆఫీసర్ గానియమించగా ,2025 అక్టోబర్16 గురువారం రోజున స్థానిక మోతే వాడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విచారణ చేపట్టారు. ఈ విచారణ సందర్భంగా ఆరోగ్య శ్రీ తరపున డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్, సిగ్మా హాస్పిటల్ యాజమాన్యం, సిబ్బంది హాజరయ్యారు. కార్డియాలజీ నిపుణులు అనివార్య కారణాలవల్ల విచారణకు హాజరు కాలేదని తెలిపారు. వారిని విచారించి నివేదికను జిల్లా వైద్యాధికారికి సమర్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శ్రీ కో ఆర్డినేటర్ సురేష్, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి స్థలం అప్పగింతకు చర్యలు...

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**జిల్లాలో తిరుమల వేంకటేశ్వరస్వామి**
**ఆలయ నిర్మాణ స్థలంపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ అక్టోబర్ -16** జిల్లాలో తిరుమల వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి స్థల అప్పగింత చర్యలు వెంటనే చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్, తెలంగాణ దేవాదాయ శాఖ స్థపతి ఎన్. వాళ్ళినాయగం, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మం అర్బన్ మండలంలోని అల్లీపురం వద్ద 20 ఎకరాల స్థలం గుర్తించి, తిరుమల వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి కేటాయించినట్లు తెలిపారు. ఆలయ నిర్మాణం, విడిది, అన్ని వసతులకు అనువుగా స్థల సేకరణ చేశామన్నారు. వేద పాఠశాల, కళ్యాణ మండపం, కళాక్షేత్రం, భజన మండపం తదితర అన్ని సౌకర్యాల కల్పనకు ఆగమ శాస్త్ర ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రపతి, ప్రధానమంత్రి,



ముఖ్యమంత్రి ప్రముఖుల సందర్శనకు విడిది, హెలీప్యాడ్ సౌకర్యాల కల్పనకు ప్రణాళిక చేయాలన్నారు. తిరుమల వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణంతో జిల్లా ఆధ్యాత్మిక శోభతో పాటు పర్యాటకంగా, ఉపాధి పరంగా అభివృద్ధి చెందుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్ష లో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, దేవాదాయ శాఖ సహాయ కమీషనర్ ఎం. వీరస్వామి, డిఇ రమేష్ బాబు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం గీత కార్మికులకి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

**లేకపోతే మంత్రుల ఇండ్లు ముట్టడించడానికి సిద్ధమవుదాం**
**జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య**



**రఘునాథపల్లి / అక్షర రేఖ) అక్టోబర్:16** రఘునాథ్ పల్లి మండల కేంద్రంలో ఏ ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో కల్లుగీత కార్మిక సంఘం మండల 4 వ మహాసభ మండల అధ్యక్ష కార్యదర్శులు బుర్ర లక్ష్మీనారాయణ కుర్ర రాజు అధ్యక్షతన జరిగిన. ఈ. సమావేశానికి జిల్లా అధ్యక్షులు కుర్ర ఉప్పలయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య గారు హాజరై వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గౌడులకు 15 రిజర్వేషన్స్ కల్పిస్తూ తెచ్చిన మద్యం పాలసీ వల్ల గీత కార్మికులకు ఏమి ప్రయోజనం లేదు సొసైటీ టి ఎఫ్ టి గ్రామాలకు ఇవ్వాలి. ,కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని . ప్రమాదానికి గురైన గీత కార్మికులకు జిల్లాలో సుమారు 2. కోట్లు పెండింగులో ఉన్న ఎక్స్ గ్రేషియా డబ్బులు వెంటనే విడుదల చేయాలని వృత్తిలో ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలి. కాటమయ్య సేఫ్టీ మోకులు వృత్తి చేసేవారందరికి ఇవ్వాలి. ప్రమాదానికి గురై చనిపోయిన వారి కుటుంబాలకు, శాశ్వత వికలాంగులకు 10 లక్షలు, తాత్కాలిక వికలాంగులకు లక్ష చొప్పున ఎక్స్ గ్రేషియా నెల రోజుల లోపు ఇవ్వాలి. మెడికల్ బోర్డు విదానం తొలగించాలి. గీత కార్మికులకు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్ కు ఎలాంటి షరతులు లేకుండా 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి చేయూత పథకం ద్వారా 4వేలు ఇవ్వాలి. కల్లుగీత కార్మికులందరికి వృత్తికి ఉపయోగ పడే ద్విచక్ర వాహనాలు ఇవ్వాలి. రాష్ట్ర బడ్జెట్లో గీత కార్మికుల సంక్షేమానికి 5 వేల కోట్లు కేటాయించి టాడి కార్పొరేషన్ ని సమర్దవంతంగా నిర్వహించాలి. ప్రతి సొసైటికి చెట్ల పెంపకానికి 5 ఎకరాలు ప్రభుత్వ భూమి ఇవ్వాలని ఉన్న 560 జివో అమలు చేయాలి. లేదా కొనివ్వాలి. టిడిపి ప్రభుత్వం హయాంలో జిల్లాలో ఇచ్చిన 48 సొసైటీల భూములకు ఫెన్సింగ్ చేయించాలి. తాటి, ఈత, జీనుగు, ఖర్జూర తదితర కల్లునిచ్చే పొట్టి చెట్లు నాటాలి నీరా,తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు జనగామ జిల్లా కేంద్రంలో నెలకొల్పాలి. గౌడ యువతీ యువకులకు ఉపాది కల్పించాలి. తాటి ఈత చెట్లు నరికిన వారిపై కఠిన చర్యలు తీసుకునే విదంగా కొత్త చట్టం తీసుకరావాలి. ప్రతి గ్రామంలో కమ్యూనిటీ భవనం నిర్మించి ఇవ్వాలి అన్నారు. కాంగ్రేస్ ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన విదంగా జనగాం జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెట్టాలి. గ్రామాలలో కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం కల్లుగీత కార్మిక సంఘం రఘునాథ్ పల్లి మండల నూతన కమిటీ 22 మందితో ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులుగా కుర్ర రాజు, ప్రధాన కార్యదర్శిగా నామాల యాదగిరి, గౌరవ అధ్యక్షులు బాల్నే రాజయ్య, గైని శ్రీనివాస్, బాల్నే బిక్షపతి, మల్కాపురం శ్రీకాంత్, మల్కాపురం కుమార్, గొట్టపర్తి మల్లేష్, దొమ్మాట యాకన్న, తాళ్లపల్లి భాస్కర్, ఉమ్మగొని రాజు బండమీది ఎంకన్న, మల్కాపురం వేములయ్య, పెద్దగోని రాజు, ఇల్లందుల బిక్షపతి, టిసిఎస్ అధ్యక్షులు పగిడిపల్లి రాజు, చెరుకు అంజయ్య చెరుకు రాములు,,రంగు నరసయ్య గోపగోని వెంకటేశ్వర్లు కాసగాని సమ్మయ్య,మాచర్ల వేణుబాబు తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లా



**తరిగొప్పుల (అక్షర రేఖ) అక్టోబర్:16** మండల పరిధిలోని అబ్దుల్ నాగారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ రైతులు శ్రమించి పండించిన ప్రతి ధాన్యాన్ని ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేస్తుందని తెలిపారు. నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధరలు పొందాలని రైతులను ఆయన కోరారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఎవరూ ఇబ్బందులు పడకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి తరిగొప్పుల బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, తెలంగాణ సీడ్స్ కార్పొరేషన్ మాజి డైరెక్టర్, మాజి జడ్పీటీసీ, మాజి ఎంపీపీ,మాజి ఎంపీటీసీ లు, మాజి సర్పంచ్, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు గారు, మాజి ఉప సర్పంచ్ గార్లు, గ్రామాల అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు, మండల సీనియర్ నాయకులు, సింగిల్ విండో డైరెక్టర్లు, పార్టీ అనుబంధ సంఘాలు, వివిధ గ్రామాల సోషల్ మీడియా ఇంచార్జీలు, పత్రిక విలేకరులు, తదితరులు పాల్గొన్నారు.

## అలంపూర్ టూరిజం అభివృద్ధికి రూ.50 లక్షలు

**ఆర్కలాజికల్ సూపర్డెంట్ నిఖిల్ దాస్**



**జోగులాంబ గద్వాల, అక్టోబర్ 16 (అక్షర రేఖ) :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణంలోని సంఘమేశ్వర, పాపనాశేశ్వర స్వామి ఆలయాల్లో టూరిజం డెవలప్మెంట్ కోసం 50 లక్షలు కేటాయించినట్లు ఆర్కలాజికల్ సూపర్డెంట్ నిఖిల్ దాస్ తెలిపారు. సంగమేశ్వర స్వామి ఆలయంలో గురువారం పార్క్ డెవలప్మెంట్ సంబంధించిన భూమి పూజ ఆయన నిర్వహించారు. సందర్భంగా సూపర్డెంట్ నిఖిల్ దాస్ మాట్లాడుతూ... కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో అల్లంపూర్ లోని ఐదవ శక్తిపీఠం ఆలయాలను ప్రసాద్ స్కీం కింద అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఆర్కలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో టూరిజం డెవలప్మెంట్ కోసం ప్రణాళిక ప్రకారం గా ఇక్కడ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. సంగమేశ్వర పాపనాసి నవబ్రహ్మ ఆలయాల పరిధిలో టూరిజంట్ డెవలప్మెంట్ కోసం మాస్టర్ ప్లాన్ తో ముందుకు వెళ్తున్నామన్నారు. ఆర్కలాజికల్ పరిధిలో ఉన్న ఆలయాల్లో నీటి సమస్య పరిష్కరించేందుకు కన్జర్వేషన్ అసిస్టెంట్ ను నియమించడం జరిగింది అన్నారు. ఇక్కడ ఉన్న సమస్యలను ఒకదాని తర్వాత ఒకటి సీఏ వెంకటయ్య పరిష్కరిస్తారని తెలిపారు. ఇక్కడ ఉన్న ఆలయాలకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం తరపున ఇక్కడ ఆలయాలను అభివృద్ధి చేసేందుకు అధికారులు 24 గంటలు కృషి చేస్తారని అన్నారు. ఇక్కడ ఉన్న ఆలయాల విశిష్టతను తెలిపేందుకు, టూరిజం డెవలప్మెంట్ కోసం ప్రత్యేక సూచిక బోర్డులను ఏర్పాటు చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో టూరిజం డెవలప్మెంట్ కోసం కేంద్ర ప్రభుత్వం నుండి రూ.9 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. అల్లంపూర్ ఆలయాల డెవలప్మెంట్ కోసం రూ.50 లక్షలు కేటాయించగా మొదటి విడత రూ.20 లక్షలతో పాపనాసి, సంగమేశ్వర ఆలయాల్లో పార్క్ లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. తాగు నీటి పైప్ లైన్ ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఇంజనీర్లు కిషోర్ కుమార్ రెడ్డి, కృష్ణ చైతన్య, సి ఎ వెంకటయ్య, ఆర్టికల్చర్ వేణుగోపాల్ రెడ్డి, ప్రదీప్ బాబు, స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో మెలగాలి

**తాహసిల్దార్ మంజుల**
**హెూరాహెూరీగా జిల్లా స్థాయి ఖోఖో పోటీలు**



జోగులాంబ గద్వాల, అక్టోబర్ 16 (అక్షర రేఖ) : జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ పట్టణంలోని మాంటిస్సోరి ఉన్నత పాఠశాలలో గురువారం ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో అండర్ - 14 బాల బాలికలకు ఖోఖో పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసిల్దార్ మంజుల, ఎంపీడీవో పద్మావతి, ఎంఈఓ అశోక్ కుమార్, జిల్లా యువజనుల క్రీడా శాఖ అధికారి కృష్ణయ్య, ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తితో క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి విద్యార్థి క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలన్నారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక మానసిక వికాసభివృద్ధి పొందుతారని తెలిపారు. అంతకుముందు క్రీడాకారుల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లాలోని 13 మండలాల నుండి బాలబాలికలు 26 టీములు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. హెూరా హెూరీగా కోకో పోటీలు కొనసాగాయి. బాలుర విభాగంలో ఐజ మండలం విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించగా, ఇటిక్యాల మండలం విద్యార్థులు ద్వితీయ బహుమతి సాధించారు. బాలికల విభాగంలో ఎర్రవల్లి మండలం బాలికలు ప్రథమ బహుమతి సాధించగా, వడ్డేపల్లి మండలం బాలికలు ద్వితీయ బహుమతి సాధించారు. గెలుపొందిన క్రీడాకారులకు జిహెచ్ఎం అమరేందర్ రెడ్డి, మాంటిసోరి పాఠశాల ప్రిన్సిపాల్ భూపాల్ రెడ్డి, ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి డాక్టర్.టి.శ్రీనివాసులు, బహుమతుల దాత గురుదేవ్ పాఠశాల కరస్పాండెంట్ నందు విద్యార్థులకు బహుమతులను సీల్డ్ లను అందజేశారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అమరేందర్ రెడ్డి, బాలాజీ కృష్ణకుమార్, మాధవి, ఖోఖో జిల్లా కన్వీనర్ భరత్ కుమార్, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాసులు, పార్వతమ్మ ,బీసన్న దేవేందర్ నాయుడు, రాజు, నాగరాజు, అరుణతార, తిరుపతి, శైలజ, నరసింహ రాజు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ వే బిల్లులతో ఇసుక అక్రమ రవాణా ముఠా అరెస్టు

**మణుగూరు అక్టోబర్ 16 (అక్షర రేఖ)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం తేదీ: 08.10 2025న జగ్గారం రోడ్ వద్ద వాహనాల తనిఖీల్లో భాగంగా 6498 అనే నంబర్ గల లారీ ఇసుక లోడుతో రాగా దానిని తనిఖీ చేయగా దాని డ్రైవర్ నాతి రాములు వే బిల్లును చూపించినాడు.దానిపై అనుమానం వచ్చి గట్టిగా అడగగా అది నకిలీ వే బిల్ అని దాన్ని తమ ఓనరు హైదరాబాద్ నకు చెందిన కర్నాటి శివశంకర్ ఇచ్చి పంపినాడని తెలిపినాడు.అలాగే రామానుజవరం ర్యాంపులో ఒక వ్యక్తి తనకు డిడి లేకుండా ఇసుక లోడ్ చేసినాడని తెలిపినాడు.దీనిపై లారీని సీజ్ చేసి ఎతీ. అశీ. 189/2025 318(4),336(2), 340(2),తీ/ష 3 (5) శీట దీచీూ, కేసు నమోదు చేయనైనది రామానుజవరం ఇసుక ర్యాంపు నందు తనిఖీ చేయగా అక్కడ పనిచేసే టీజీఎండిసి కి సంబంధించిన ముగ్గురు ఉద్యోగులు దగ్గు నిఖిల్ దీప్,నాగేల్లి మధు,బుల్లెద్దు అనిల్ అనువారు డిడి లేకుండా ఇసుకను లారీలో లోడ్ చేసినారని అలాగే ఇసుకను లోడ్ చేసే జెసిబి డ్రైవర్ ఇరగదిండ్ల ఉపేందర్ దానిని లోడ్ చేసినాడని అతనికి లోడ్ చేయమని ర్యాంపులో సూపర్వైజర్ గా పని చేసే సతీష్ రెడ్డి ఫోన్ చేసి చెప్పినాడని తెలిసినది.అలాగే కర్నాటి శివశంకర్ గురించి తెలుసుకొని హైదరాబాద్ హయత్ నగర్ లోని అతని ఇంటి వద్దకు వెళ్లగా నేరం ఒప్పుకొని వే బిల్లులు తానే తయారు చేసే వాడిని దానికి ఉపయోగించే లాప్ టప్ మరియు ప్రింటర్ అలాగే రామానుజవరం సంబంధించిన స్టాంపును స్వాధీనం చేసుకోవడం జరిగింది. శివశంకర్ తనకు వే బిల్లు తయారు చేయడంలో తన ఊరు సంస్థాన్ నారాయణపురం మండలం యాదాద్రి భువనగిరి జిల్లా పుట్టపాకకు చెందిన కిరణ్ అనే అతను వే బిల్లులు తయారు చేయడం నేర్పించినాడని, అంతకుముందు కిరణ్ పై 2023వ సంవత్సరంలో నకిలీ వే బిల్లుల తయారు చేసినందుకు వరంగల్ జిల్లా మట్వాడ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయి జైలుకు కూడా వెళ్లినాడని తెలిపినాడు. తాను కిరణ్ కలిసి పలు రీచ్లకు సంబంధించిన నకిలీ వే బిల్లులు తయారు చేసి పలుమార్లు ఇసుక అక్రమ రవాణా చేసినామని తెలిపినాడు. అరెస్టు కాబడిన వ్యక్తుల వివరములు 1- కర్నాటి శివ శంకర్ రాములు, 34 సం"లు, గౌడ, లారీ ఓనర్ పుట్టపాక గ్రామం, సంస్థాన నారాయణపూర్ మండలం, యదాద్రి భువనగిరి జిల్లా.. 4). నాతి రాములు, .నరసింహ రావు, 42, గౌడ, డ్రైవర్ , జనగాం గ్రామం, సంస్థాన నారాయణపూర్ మండలం, యదాద్రి భువనగిరి జిల్లా. 5) ఇరగదిల్ల ఉపేందర్ ఎల్లయ్య, 35 ,హిటాచి డ్రైవర్ బ్రాహ్మణపల్లి గ్రామం, మహబూబాబాద్ మండలం జిల్లా. 6) దగ్గు నిఖిల్ దీప్ రాజేశ్వర్ రావు, 29 ,టీజీఎండీసీ. నీరుకుళ్ళ గ్రామం, ఆత్మకూర్ మండలం, హన్మకొండ జిల్లా.7) నాగేల్లి మధు అమరయ్య, 38 ఇయర్స్, టీజీఎండీసీ అమీనపురం గ్రామం, కేసముద్రం మండలం, మహబూబాబాద్ జిల్లా. 8) బోల్లేదు అనిల్ ధర్గయ్య, 41వయసు ,టీజీఎండీసీ సెక్యూరిటీ గార్డ్ అమీనపురం గ్రామం, కేసముద్రం మండలం, మహబూబాబాద్ జిల్లా.



పరారీలో ఉన్నవారు .కిరణ్ (వే బిల్లు తయారు చేసిన వ్యక్తి)- 3 సతీష్ రెడ్డి( రామానుజవరం ఇసుక ర్యాంపు) -9 సుర్వే శ్రీకాంత్ ( లారీ ఓనర్) ఎవరైనా నకిలీ వే బిల్లులతో ఇసుక అక్రమ రవాణా చేసినా, చేయాలని చూసినా వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది.ఈ కేసులో ఇంకా కొంతమంది అరెస్టు కావలసి ఉన్నందున ఈ కేసులో ఎవరికైనా ప్రమేయం ఉంటే వారిని అరెస్టు చేయడం జరుగుతుంది. ఈ కేసుకు సంబంధించిన వివరములు గాని నకిలీ వే బిల్లుల గురించిన వివరములు గాని ఎవరికైనా తెలిసినట్లయితే వెంటనే అశ్వాపురం ఎస్ హెచ్ ఓ సెల్. 8712682093, ఎస్ డి పి ఓ మణుగూరు సెల్ నెంబర్. 8712682006 గారిని సంప్రదించగలరు. వి రవీందర్ రెడ్డి ఎస్ డి పి ఓ మణుగూరు.

## స్లాట్ బుకింగ్ పద్ధతుల్లో పత్తి కొనుగోళ్లు...

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

లిరైతులు కపాస్ కిసాన్ యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవాలి

పత్తి కొనుగోళ్లపై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ అక్టోబర్ -16** పత్తి రైతులకు దళారుల సమస్యలు లేకుండా ఇక నుంచి నేరుగా స్లాట్ బుకింగ్ పద్ధతిలో పత్తి పంటను విక్రయించే అవకాశం ప్రభుత్వం కల్పించిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కపాస్ కిసాన్ యాప్ ను ప్రవేశ పెట్టిందని, ఈ యాప్ ను రైతులు స్మార్ట్ ఫోన్ లో డౌన్ లోడ్ చేసుకోవాలని సూచించారు. ఈ యాప్ ద్వారా సమీపంలోని ఏ జిన్నింగ్ మిల్లులో పత్తి విక్రయించాలనుకుంటే ఆ రోజు స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చుని, ఈ యాప్ వల్ల రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. కపాస్ కిసాన్ యాప్ ను గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్ లోడ్ చేసుకోవాలని అన్నారు. ఆధార్ సంఖ్యను జత పరిచిన మొబైల్ నెంబర్ ను నమోదు చేసి స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని అన్నారు. పత్తి నాణ్యత ప్రమాణాలు ఉంటే (8 నుంచి 12 శాతం తేమ) ఉంటే స్లాట్ బుకింగ్ రోజుకు కొనుగోలు కేంద్రాలకి తీసుకుని వెళ్లాలని, 12 శాతం మించి తేమ ఉంటే సిసిఐ వారు కొనుగోలు చేయరని అన్నారు. 8 శాతం తేమ శాతం ఉంటే రూ. 8110/-, 12 శాతం ఉంటే రూ. 7786/- మద్దతు ధర లభిస్తుందని, స్లాట్ బుక్ చేసుకున్న రోజు వెళ్లలేని పక్షంలో అట్టి స్లాట్ ను 24 గంటల ముందు రద్దు చేసుకోవాలని, ఒక రైతు మూడుసార్లు వరకు మాత్రమే స్లాట్ రద్దు చేసుకునే అవకాశం ఉంటుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నార

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు పదోన్నతులు కల్పించాలి యాదగిరి సత్తయ్య



సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ బీఎంఎస్ డిమాండ్ అక్షర రేఖ, గోదావరిఖని/పెద్దపల్లి, అక్టోబర్ 16 (జిల్లా ప్రతినిధి నాగండ్ల రవికుమార్): సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు పదోన్నతులు కల్పించాలని సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ బీఎంఎస్ యూనియన్ డిమాండ్ చేసింది. ఈ రోజు సాయంత్రం రామగుండం ఆర్జి-1 జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ కు యూనియన్ తరఫున మెమోరాండం అందజేశారు. అనంతరం సంఘ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య మాట్లాడుతూ, అన్‌స్కిల్డ్‌గా పనిచేస్తున్న కార్మికులకు సెమిస్కిల్డ్ వేతనాలు, సెమిస్కిల్డ్‌గా పనిచేస్తున్న వారికి స్కిల్డ్ వేతనాలు, స్కిల్డ్ కార్మికులకు హైలీ స్కిల్డ్ వేతనాలు చెల్లించాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులు సింగరేణి సంస్థ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని, కానీ వేతనాలు, పదోన్నతుల విషయంలో న్యాయం జరగడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల హక్కులను కాపాడేందుకు బీఎంఎస్ యూనియన్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గుండెబోయిన భూమయ్య, చిగురు లక్ష్మణ్, గొడుగు సమ్మయ్య, గూడెపు వినోద్, సుంకరి సురేష్, సాయి భరత్, భూసారపు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## వానాకాలం ధాన్యం కొనుగోలు ప్రణాళికలు సిద్ధం

జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసద్




**జగిత్యాల, అక్టోబర్16, అక్షరరేఖ న్యూస్** 2025 అక్టోబరు 16 గురువారం రోజున జగిత్యాల జిల్లా సమీకృత కార్యాలయములో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ బి.ఎస్ లత వానాకాలం యాసంగి 2024-2025 సీ ఎం ఆర్ చెల్లింపుల పై, ప్రస్తుతం వానాకాలం 2025-26 యొక్క వరిధాన్యం కొనుగోలు విషయములో రా, బాయిల్డ్ రైస్ మిల్లర్లతో సమీక్షా సమావేశము నిర్వహించారు. వానాకాలం 2025-26 సీజన్ నందు 666500 ఎం టి ల వరిధాన్యం కొనుగోలు కొరకు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. ఈ వానాకాలం సీజన్ లో వరి ధరలు గ్రేడ్ ఏ- 2389/-, కామన్ ధరలు 2369/- కలవు. ఈ సీజన్ కు గాను ఐ కె పి 137, పిఏసిఎస్- 285 ఎంఇఎంపిఎ-1 మొత్తం 423 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రతిపాదించడం జరిగిందని తెలిపారు. ఈ వానాకాలం లో (92) బాయిల్డ్ మిల్లులు పాల్గొంటున్నందున ప్రతి ఒక్క రైస్ మిల్లు వారు తప్పనిసరిగా 100 బ్యాంకు గ్యారెంటి డి ఎం సి ఎస్ సి కార్యాలయములో సమర్పించాలి, రైస్ మిల్లులో 50-60 హమలిలను సమకుర్చుకోవలన్నారు. ఎప్పటికప్పుడు మిల్లుకు వచ్చిన లారిని త్వరితగతిన దిగుమతి చేసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యం నాణ్యత ప్రమాణాలతో లేకపోతే సంబంధిత పౌరసరఫరా క్షేత్రస్థాయి సిబ్బందికి సమాచారము ఇవ్వవలసినదిగా తెలిపారు.ఈ సమావేశములో అదనపు కలెక్టర్ బి.ఎస్ లత, జిల్లా పౌరసరఫరాల అధికారి జితేందర్ రెడ్డి, జిల్లా మేనేజర్ పౌరసరఫరా సంస్థ జితేంద్ర జిల్లా రా, బాయిల్డ్ రైస్ మిల్లర్ అసోసియేషన్, ఇతర రైస్ మిల్లర్లు, పౌరసరఫరా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయ శివాలయంలో కార్తీకమాస లక్ష దీపోత్సవానికి సన్నాహకాలు ప్రారంభం

ఉత్సవ కమిటీ సర్వసభ్య సమావేశంలో పలు తీర్మానాలు

**అక్షర రేఖ గోదావరిఖని/పెద్దపల్లి, అక్టోబర్ 16(జిల్లా ప్రతినిధి నాగండ్ల రవికుమార్):** గోదావరిఖని మార్కండేయ కాలనీలోని మార్కండేయ శివాలయ ఆవరణలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు శ్రీ మంచికట్ల బిక్షపతి గారి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాబోయే కార్తీకమాసంలో లక్ష దీపోత్సవం ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లపై చర్చించారు. ఉత్సవ కమిటీ నిర్ణయించిన ప్రకారం నవంబర్ 1వ తేదీ (శనివారం) నుండి నవంబర్ 5వ తేదీ (బుధవారం) వరకు ఐదు రోజులపాటు ప్రతిరోజూ సాయంత్రం 6.00 గంటలకు లక్ష దీపారాధన కార్యక్రమం నిర్వహించనున్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సంబంధించి పలు తీర్మానాలు ఆమోదించడంతోపాటు బాధ్యతలను సభ్యులకు అప్పగించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చక్కగా చేయాలని నిర్వాహకులు సూచించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ దుగ్గిరాల రాఘవాచార్యులు మాట్లాడుతూ, ఈ కార్తీకమాస దీపోత్సవం ద్వారా భక్తులు శివకృపను పొందగలరని తెలిపారు. సభలో



ఉత్సవ కమిటీ అధ్యక్షులు శ్రీ మంచికట్ల బిక్షపతి, ప్రధాన కార్యదర్శి శ్రీ బండారి రాజమల్లు, కోశాధికారి శ్రీ గడ్డం రవి, ముఖ్య సలహాదారు శ్రీ కొండి లక్ష్మీపతి, ఆలయ అర్చకులు శ్రీ దుగ్గిరాల రాఘవాచార్యులు, కానుగంటి నారాయణ, తాటిపాముల రాజేష్, లెంకల రాజిరెడ్డి, బోయిని కొమరయ్య, నగునూరి రమేష్, సిరిపురం రమేష్, మాటేటి సతీష్, బొద్దుల వేణు, లెంకల వీరారెడ్డి, కోలేటి కిషన్, దారా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. నిర్వాహకులు ఈ సందర్భంగా భక్తజనులను లక్ష దీపోత్సవ కార్యక్రమంలో పాల్గొని శివుడి ఆశీస్సులు పొందాలని ఆహ్వానించారు. అలాగే, ఈ ఉత్సవానికి ధన, వస్తు రూపంలో విరాళాలు అందజేయాలనుకునే దాతలు శ్రీ దుగ్గిరాల రాఘవాచార్యులు గారిని సంప్రదించాలని తెలిపారు.

## పెద్దపల్లి ప్రభుత్వ దవాఖానలో 24 గంటల అధునాతన వైద్య సేవలు

50 పడకల నుండి 100 పడకలకు పెంపు

పేదలకు మెరుగైన వైద్యసేవలు

ప్రభుత్వ ఆసుపత్రి ప్రసూతి ప్రక్రియ ఆడబిడ్డలకు పుట్టినిల్లుగా మారింది

ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పర్యటన






**అక్షర రేఖ, పెద్దపల్లి, అక్టోబర్ 16 (జిల్లా ప్రతినిధి నాగండ్ల రవికుమార్):** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటల అధునాతన వైద్య సేవలు అందించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు తెలిపారు. ఈ రోజు ఆసుపత్రిని సందర్శించిన అనంతరం వైద్య శాఖ అధికారులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే, ప్రభుత్వ ఆసుపత్రిలో సేవల నాణ్యత గణనీయంగా మెరుగుపడిందని పేర్కొన్నారు. గతంలో 50 పడకలతో ఉన్న ఆసుపత్రిని ఇప్పుడు 100 పడకల దవాఖానగా విస్తరిస్తున్నామని తెలిపారు. ముందుగా ప్రతి రోజు ఒక్కో రంగు బెడ్‌షీట్‌ల వినియోగాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ... ఇది రాష్ట్రంలోనే తొలిసారిగా అమలు చేస్తున్న పద్ధతి అని చెప్పారు. ఈ విధానం వల్ల రోగులకు శుభ్రమైన బెడ్‌షీట్లు అందుతాయని తెలిపారు. ఆయన మాట్లాడుతూ, "గత నెలలో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి సేవల విషయంలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచింది. సెప్టెంబర్ నెలలో 250 మంది గర్భిణీ స్త్రీలకు ప్రసూతి సేవలు, 26,730 ఓపి సేవలు, 123 మందికి టీఫా స్కానింగ్, అలాగే 316 మందికి ఆరోగ్యశ్రీ సేవలు అందించాం" అని తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సహకారంతో, ప్రభుత్వ ఆసుపత్రిలో అందించే వైద్య సేవలు ప్రైవేట్ ఆసుపత్రులకు ధీటుగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ సేవల ద్వారా ప్రతి నెల దాదాపు రూ.7.04 కోట్ల వరకు ప్రజలకు ఆర్థిక ఆదా జరుగుతోందని చెప్పారు. భవిష్యత్తులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ సేవలు ప్రారంభిస్తామని తెలిపారు. వెంటిలేటర్లు, ఎమ్ఆర్ఐ, సిటి స్కాన్ వంటి ఆధునాతన పరికరాల కోసం సుమారు రూ.20 కోట్ల విలువైన ఎక్విప్‌మెంట్ ఆర్డర్ చేస్తున్నామని చెప్పారు. "మోకాళ్ల మార్పిడి శస్త్రచికిత్సలు కూడా త్వరలో ఇక్కడే చేస్తాము. ఏ రోగి కూడా అసంతృప్తితో ఇంటికి వెళ్ళకూడదు. వైద్య సిబ్బంది అందరూ జవాబుదారీతనంతో పని చేయాలి" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. తర్వాత కొత్తగా నిర్మాణంలో ఉన్న 100 పడకల ఆసుపత్రి పనులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య శాఖ అధికారులు, డాక్టర్లు, మార్కెట్ చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్కండేయ శివాలయంలో కార్తీకమాస లక్ష దీపోత్సవానికి సన్నాహకాలు ప్రారంభం

ఉత్సవ కమిటీ సర్వసభ్య సమావేశంలో పలు తీర్మానాలు

**అక్షర రేఖ గోదావరిఖని/పెద్దపల్లి, అక్టోబర్ 16(జిల్లా ప్రతినిధి నాగండ్ల రవికుమార్):** గోదావరిఖని మార్కండేయ కాలనీలోని మార్కండేయ శివాలయ ఆవరణలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు శ్రీ మంచికట్ల బిక్షపతి గారి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాబోయే కార్తీకమాసంలో లక్ష దీపోత్సవం ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లపై చర్చించారు. ఉత్సవ కమిటీ నిర్ణయించిన ప్రకారం నవంబర్ 1వ తేదీ (శనివారం) నుండి నవంబర్ 5వ తేదీ (బుధవారం) వరకు ఐదు రోజులపాటు ప్రతిరోజూ సాయంత్రం 6.00 గంటలకు లక్ష దీపారాధన కార్యక్రమం నిర్వహించనున్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సంబంధించి పలు తీర్మానాలు ఆమోదించడంతోపాటు బాధ్యతలను సభ్యులకు అప్పగించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చక్కగా చేయాలని నిర్వాహకులు సూచించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ దుగ్గిరాల రాఘవాచార్యులు మాట్లాడుతూ, ఈ కార్తీకమాస దీపోత్సవం ద్వారా భక్తులు శివకృపను పొందగలరని తెలిపారు. సభలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు శ్రీ మంచికట్ల బిక్షపతి, ప్రధాన కార్యదర్శి శ్రీ బండారి రాజమల్లు, కోశాధికారి శ్రీ గడ్డం రవి, ముఖ్య సలహాదారు శ్రీ కొండి లక్ష్మీపతి, ఆలయ అర్చకులు శ్రీ దుగ్గిరాల రాఘవాచార్యులు, కానుగంటి నారాయణ, తాటిపాముల రాజేష్, లెంకల రాజిరెడ్డి, బోయిని కొమరయ్య, నగునూరి రమేష్, సిరిపురం రమేష్, మాటేటి సతీష్, బొద్దుల







వేణు, లెంకల వీరారెడ్డి, కోలేటి కిషన్, దారా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. నిర్వాహకులు ఈ సందర్భంగా భక్తజనులను లక్ష దీపోత్సవ కార్యక్రమంలో పాల్గొని శివుడి ఆశీస్సులు పొందాలని ఆహ్వానించారు. అలాగే, ఈ ఉత్సవానికి ధన, వస్తు రూపంలో విరాళాలు అందజేయాలనుకునే దాతలు శ్రీ దుగ్గిరాల గారిని సంప్రదించాలని తెలిపారు.

## సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు లాభాల వాటా, దీపావళి బోనస్ వెంటనే చెల్లించాలి!

విశ్రాంత ఉద్యోగుల వేదన వ్యక్తం చేసిన రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నాయకులు



**అక్షర రేఖ గోదావరిఖని /పెద్దపల్లి, అక్టోబర్ 16 (జిల్లా ప్రతినిధి నాగండ్ల రవికుమార్):** సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు సంస్థ లాభాల వాటా మరియు దీపావళి బోనస్‌ను తక్షణమే చెల్లించాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం నాడు పోచారం మున్సిపాలిటీ పరిధిలోని చౌదరిగూడా ఓయూ కాలనీలో సమావేశమైన రిటైర్డ్ ఉద్యోగులు మాట్లాడుతూ, గత నెల 29న ప్రస్తుత ఉద్యోగులకు 2024 25 ఆర్థిక సంవత్సరానికి గాను 34 శాతం లాభాల వాటా చెల్లించడంతో వారు ఉత్సాహంగా దసరా పండుగ జరుపుకున్నారని గుర్తు చేశారు. ప్రతి సంవత్సరం దీపావళికి చెల్లించే పి.ఎల్.ఆర్ (దీపావళి) బోనస్ రూ.1,03,000ను ఈ నెల 17న చెల్లిస్తామని యాజమాన్యం ప్రకటించినప్పటికీ, రిటైర్డ్ ఉద్యోగులకు మాత్రం చెల్లింపులు ఆలస్యం అవడం విచారకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 30 40 సంవత్సరాలు సింగరేణి అభివృద్ధికి కృషి చేసిన మాకు ఇప్పుడు లభించాల్సిన లాభాల వాటా, బోనస్ కోసం వేచి చూడాల్సి రావడం బాధాకరం అని వారు పేర్కొన్నారు. సాంకేతికంగా అగ్రగామిగా ఉన్న సంస్థ క్షణాల్లో గణాంకాలను సమర్పించగలదని, అయినప్పటికీ రిటైర్డ్ ఉద్యోగుల చెల్లింపుల్లో జాప్యం ఎందుకని ప్రశ్నించారు. ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగులతో పాటు విశ్రాంత ఉద్యోగులకు కూడా ఒకే తేదీన దీపావళి బోనస్, లాభాల వాటా చెల్లించి, రిటైర్డ్ కుటుంబాల్లో దీపకాంతులు వెదజల్లాలని యాజమాన్యాన్ని కోరుతున్నట్లు అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణుమాధవ్ తెలిపారు. ఈ సమావేశంలో రిటైర్డ్ ఉద్యోగులు కంచ బీరయ్య, గీస కనకయ్య, పొగాకు రవీందర్, ఎం.డి. రఫీక్ అహ్మద్, కె.జి. రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఆర్థిక ఆసరాను వెంటనే అందించాలి

నిర్మాణాల పురోగతి ని ఆన్లైన్ లో వెంటనే నమోదు చేయాలి

బ్రిక్స్, సిమెంట్,యూనిట్స్ ఏర్పాటు కి స్వయం సహాయక సభ్యులకు రుణ మంజూరు చేయాలి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్




**జనగామ జిల్లా/ అక్షర రేఖ ) అక్టోబర్:16** దశల వారీగా జరిగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబందించిన బిల్లులు వెంటనే లబ్ధిదారులకు అందేలా క్షేత్ర స్థాయి లో అధికారులు కృషి చేయాలనీ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల మీద హౌసింగ్ పీడీ, మండల స్పెషల్ అధికారులు, ఎంపీడీఓ, ఎంపీఓ, ఇంజనీరింగ్ అధికారులతో... గురువారం క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గూగుల్ మీటింగ్ ద్వారా సమీక్షించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..... దశల వారీగా నిర్మాణాలు అవుతున్న ఇందిరమ్మ ఇళ్ల ఫోటోలను ....త్వరగా ఆన్లైన్ లో నమోదు చేసి.. లబ్ధిదారులకు బిల్లు లు వచ్చేలా అధికారులు కృషి చేసి వారికి ఆర్థిక ఆసరా కలిగించాలన్నారు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో... మరుగు దొడ్లు నిర్మించుటకు లబ్ధిదారులకి వెంటనే మంజూరు ఇవ్వాలన్నారు డి ఆర్ డి ఓ ఆధ్వర్యంలో స్వయం సహాయక సభ్యులకు బ్రిక్, సిమెంట్, సెంట్రింగ్ యూనిట్స్ ఏర్పాటు కి రుణలని అందించాలన్నారు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం లో భాగంగా గుర్తించిన అర్హులైన లబ్ధిదారుల జాబితా ను గ్రామ స్థాయి లో... పరిశీలన అధికారులని నియమించి మరోసారి ఆ జాబితాను క్షుణ్ణం గా పరిశీలించి ధ్రువీకరించాలన్నారు

# సి.ఎస్.పి లో కార్మికుల వేదింపులు తీవ్ర స్థాయికి!!

అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని ఏఐటియుసి డిమాండ్

ఇన్‌ఫార్మర్ గిరి చేస్తే కార్మికులే తరిమికొట్టే పరిస్థితి ఏఐటియుసి నాయకుల హెచ్చరిక



**అక్షర రేఖ గోదావరిఖని/పెద్దపల్లి, అక్టోబర్ 16 (జిల్లా ప్రతినిధి నాగండ్ల రవికుమార్):** సి.ఎస్.పి లో విధుల్లో ఉన్న కార్మికులను మానసికంగా వేధిస్తున్న అధికారులపై యాజమాన్యం తక్షణమే చర్యలు తీసుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ఆర్జీ వన్ ఏరియాలోని జిడికె వన్ సి.ఎస్.పి వద్ద జరిగిన గేట్ మీటింగ్‌లో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, బ్రాంచ్ కార్యదర్శి ఆరెల్లి పోషం పాల్గొని మాట్లాడుతూ, అధికారులు కొంతమంది కార్మికులు, సూపర్‌వైజర్లను "ఇన్‌ఫార్మర్‌లు, గూఢచారులు"గా వాడుకుంటూ విధుల్లో ఉన్న కార్మికులపై ఫోటోలు, వీడియోలు తీసి వారిని వేదించడం దారుణమన్నారు. ఇది ప్రభుత్వ రంగ సంస్థ అని గుర్తుచేస్తూ, ప్రైవేటు సంస్థల మాదిరిగా వ్యవహరించడం ఏ విధంగానూ సహించేది కాదని హెచ్చరించారు. "వన్ సి.ఎస్.పి అధికారులు నియంతలుగా ప్రవర్తిస్తూ, తాము అనుకూలంగా ఉన్న కార్మికులకు ఎలాంటి విధులు అప్పగించకుండా మస్టర్లు ఇస్తూ వారిని ఇతరులపై గూఢచారులుగా వాడుకోవడం తగదని" అన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న అధికారులపై యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలని, లేనిచో కార్మికులే వారిని తరిమికొట్టే పరిస్థితి వస్తుందని నాయకులు హెచ్చరించారు. సింగరేణి లో కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడేది ఏఐటియుసి మాత్రమేనని, సంస్థ రక్షణ కోసం తాము ఎప్పటికప్పుడు అండగా ఉంటామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచ్ డిపార్ట్‌మెంట్ ఇంచార్జి సయ్యద్ సోహేల్, నాయకులు ఎస్. వెంకట్‌రెడ్డి, డిపార్ట్‌మెంట్ కార్యదర్శి బండి మల్లేష్, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ. గౌస్, నాయకులు బి. సమ్మయ్య, రాజేశ్వరరావు, సుభాష్, బాబులాల్ తదితరులు పాల్గొన్నారు.

## కమీషనరేట్ లో ఫ్లాగ్ డే వారోత్సవాలు

అక్టోబర్ 21 నుండి 31 వరకు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు

షార్ట్ ఫిలిం, ఫోటోగ్రఫీ పోటీలు

సీపీ అంబర్ కిషోర్ ఝూ




**అక్షర రేఖ గోదావరిఖని/పెద్దపల్లి, అక్టోబర్ 16 (జిల్లా ప్రతినిధి నాగండ్ల రవికుమార్):** రామగుండం కమిషనరేట్ పరిధిలో అక్టోబర్ 21 నుండి 31 వరకు పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ తెలిపారు. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పోలీస్ స్టేషన్ పరిధుల్లో పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఓపెన్ హౌస్, వ్యాసరచన పోటీలు ప్రజల్లో పోలీస్ సేవలపై అవగాహన కల్పించేందుకు ఓపెన్ హౌస్ కార్యక్రమాలు చేపట్టనున్నారు. పోలీస్ విధులు, సాంకేతిక వినియోగం, త్యాగాలు, సేవలను వివరించనున్నారు. పోలీసు సిబ్బందికి రెండు వర్గాలుగా వ్యాసరచన పోటీలు నిర్వహిస్తారు. కేటగిరీ 1: కానిస్టేబుల్ నుంచి ఎఎస్ఐ వరకు ు జెండర్ డిస్క్రిమినేషన్ ఎట్ వర్క్ ప్లేస్ కేటగిరీ 2: ఎస్ఐ స్థాయి నుండి పై స్థాయి వరకు ు స్ట్రెంథెనింగ్ ఆఫ్ గ్రౌండ్ లెవెల్ పోలీసింగ్ వ్యాసాలు తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో 500 పదాలకు మించకూడదని తెలిపారు. ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తారు. రక్తదానం, సైకిల్ ర్యాలీలు పోలీస్ అమరవీరుల స్మారకార్థం రక్తదాన శిబిరాలు, సైకిల్ ర్యాలీలను నిర్వహిస్తారు. అమరవీరుల కుటుంబాలను సందర్శించి నివాళులు అర్పించనున్నట్లు సీపీ తెలిపారు. షార్ట్ ఫిలిం, ఫోటో పోటీలు పోలీసు త్యాగాలు, సేవలపై ఆసక్తిగల యువత పాల్గొనాలని సీపీ పిలుపునిచ్చారు. షార్ట్ ఫిలిం: గరిష్టంగా 3 నిమిషాల నిడివి. ఫోటోలు: 10 8 సైజులో మూడు ఫోటోలు. ఫోటోలు, వీడియోలను అక్టోబర్ 23లోపు స్పెషల్ బ్రాంచ్ (ఎస్ఐబి) కార్యాలయానికి అందజేయాలని సూచించారు. ఎంపికైన ఫిలింలు, ఫోటోలు రాష్ట్రస్థాయి పోటీలకు పంపిస్తారు. అమరవీరుల త్యాగాలను గుర్తు చేస్తూ అక్టోబర్ 21 నుంచి 31 వరకు పోలీస్ కళాబృందం పాటల కార్యక్రమాలు నిర్వహిస్తుంది. ప్రధాన కూడళ్ల వద్ద అమరవీరుల బ్యానర్లను ఏర్పాటు చేస్తారు. అక్టోబర్ 21న రామగుండం పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో "స్మృతి పరేడ్", "పోలీస్ ఫ్లాగ్ డే" కార్యక్రమాలు నిర్వహించి అమరవీరులకు ఘన నివాళులు అర్పిస్తామని కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ తెలిపారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన కె.జి.బి.వి.ఉప్పుమడుగు విద్యార్థిని



**రాయికల్ మండలం గ్రామం ఉప్పుమడుగు అక్టోబర్ 16 అక్షర రేఖ న్యూస్** రాయికల్ మండలంలోని ఉప్పుమడుగు కస్తూర్భా గాంధీ బాలికల విద్యాలయంకి చెందిన విద్యార్థిని మెస్రం శిరీష . మెస్రం రాజు ఉమ్మడి జిల్లా స్థాయిలో జరిగిన కబడ్డీ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి కి ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా శిరీష ను మండల విద్యాధికారి .రాఘవులు గారు స్పెషల్ ఆఫీసర్ .శోభా రాణి, .సుప్రియ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయనీలు మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## గొల్లపెల్లి తహసిల్దార్ కార్యాలయం ను ఆకస్మిక తనిఖీ చేసిన జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



**జగిత్యాల, అక్టోబర్16, అక్షరరేఖ న్యూస్** నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.మీసేవ సర్టిఫికెట్లను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సర్టిఫికెట్ల ప్రజలకు అందించవలసిందిగా అధికారులకు ఆదేశించారు అనంతరం పలు రికార్డులను పరిశీలించారు.కలెక్టర్ వెంట జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, గొల్లపెల్లి మండల తహసిల్దార్ ఎండి మాజీద్ మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## జగిత్యాల మున్సిపల్ కార్యాలయానికి తాళాలు వేసుకుని లోపల విధుల నిర్వహించికున్న సిబ్బంది



**జగిత్యాల, అక్టోబర్16, అక్షరరేఖ న్యూస్** ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అవతకలునిరసిస్తూ మాజీ మంత్రి టి. జీవన్‌రెడ్డి జగిత్యాల మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేశారు మాజీ మంత్రి టి. జీవన్‌రెడ్డి ఆందోళనకు వస్తున్నారని సమాచారంతో మున్సిపల్ కార్యాలయానికి తాళాలు వేసుకుని లోపల విధులు నిర్వహించారని తెలిపారు.కాంగ్రెస్ శ్రేణుల ఆందోళనతో పట్టణ పోలీసులు భద్రత ఏర్పాటు చేశారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం






**(అక్షరరేఖ) భూపాల్‌నగర్, అక్టోబర్ 16:** అత్తాపూర్ డివిజన్ పరిధిలోని భూపాల్‌నగర్ అంగన్‌వాడీ సెంటర్ ఆధ్వర్యంలో గురువారం పోషణ మాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు షమీమ్‌బేగం, శాంతాకుమారి మాట్లాడుతూ ు ప్రజలు పౌష్టికాహారంతో కలిగే ఉపయోగాలను తెలుసుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. బాలింతలు, గర్భిణీలు, విద్యార్థులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తూ జంక్ ఫుడ్ వల్ల కలిగే హానులు, రక్తహీనత, అధిక బరువు వంటి సమస్యలను వివరించారు. అనంతరం విద్యార్థుల చేత పోషణ మాసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆకుకూరలు, పండ్లు, గుడ్లు, పాలు వంటి పౌష్టికాహారం తీసుకోవడం ఎంతో ముఖ్యమని, ఆరోగ్యకరమైన జీవనశైలికి పౌష్టికాహారం పునాది వంటిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతలక్ష్మి, కె. గౌరీ తదితరులు పాల్గొన్నారు.

## సీసీఐ కె నేరుగా పత్తి విక్రయించండి

కొనుగోలు సెంటర్ లను సద్వినియోగం చేసుకోండి

రైతులు మద్దతు ధర పొందండి

ుజిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ జిల్లా/ అక్షర రేఖ) అక్టోబర్:16** పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని.. మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు మీద అదనపు కలెక్టర్ బె న్ష లోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మార్కెటింగ్, వ్యవసాయ, ఫైర్, విద్యుత్, జీన్నింగ్ మిల్ యాజమాన్యం వారితో గురువారం కలెక్టరెట్ లోని మినీ కాన్ఫెరెన్స్ హాల్ లో సమీక్షించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లా లో మొత్తం 1,26,119.35 ఎకరాల్లో పత్తి సాగు అయ్యిందని.... 1,38,731.285 టన్నుల పత్తి ఉత్పత్తి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారన్నారు మొత్తం జిల్లా లో 15 పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు అతి త్వరగా వీటిని ప్రారంభించేందుకు అధికారులు ప్లాన్ చేయాలన్నారు ఇందుకు సంబందించి సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు పత్తి కొనుగోలు కేంద్రాలను మనటరింగ్ చేసేందుకు.. ఏఎంసి లాల వారీగా లోకల్ కమిటీ లను నియమించి..ఎప్పటికప్పుడు రైతులు మద్దతు ధర పొందెల కృషి చేయాలన్నారు లీగల్ మెట్రాలాజి అధికారులు తేమ కొలిచే యంత్రాలను పరిశీలించాలన్నారు సీసీఐ అధికారుల పర్యవేక్షణ ఉండాలని, అగ్ని ప్రమాదాలు జరగకుండా జీన్నింగ్ మిల్లు యాజమాన్యం తగు జాగ్రత్త లు తీసుకోవాలన్నారు ఏ చిన్న ప్రమాదం జరగకుండా అగ్ని మాపాక శాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు అనంతరం పత్తి మద్దతు ధర పోస్టర్లను ఆవిష్కరించారు ఈ సమావేశం లో జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి సబిత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోని జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి ఝాన్సీ, ఎన్ పీడీసీల్ డి ఈ, గణేష్, ట్రాన్స్పోర్ట్, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నుండి కాటన్ పర్చేసింగ్ అధికారులు లు నర్సి రెడ్డి, తిరుపతి రెడ్డి, జనగాం, స్టేషన్ ఘనపూర్ మార్కెట్ కార్యదర్శులుజీవన్ కుమార్, భాస్కర్, జీన్నింగ్ మిల్ యజమానులు పాల్గొన్నారు

## నూతన ఓటర్లకు గుర్తింపు కార్డులను తపాల శాఖ ద్వారా అందించాలి

రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి



**జనగామ జిల్లా/ అక్షర రేఖ) అక్టోబర్:16** నూతన ఓటర్లకు గుర్తింపు కార్డులను తపాలా శాఖ ద్వారా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్ లోని రాష్ట్ర ముఖ్య ఎలక్టోరల్ అధికారి కార్యాలయం నుండి ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల జిల్లా ఎన్నికల అధికారులు-కలెక్టర్లు, సహాయ ఎన్నికల అధికారులు, తహసిల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి మాట్లాడుతూ నూతనంగా ఓటర్లుగా నమోదైన ప్రతి ఒక్కరికి తపాలా శాఖ ద్వారా ఓటర్ గుర్తింపు కార్డులను పంపిణీ చేయాలని తెలిపారు. ఓటరు జాబితాలో 100 సంవత్సరాల వయసు కలిగిన ఓటర్లను గుర్తించి వారి వయసును తగిన ఆధారాలతో సమర్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలని, ఫారం 6, 7, 8 దరఖాస్తులను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ బె న్ష లోమ్, ఆర్డీ వో లు, తహసీల్దార్ లు పాల్గొన్నారు

## ప్రజా సేవలలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి

మున్సిపల్ కమిషనర్ జె. అరుణ శ్రీ






**అక్షర రేఖ గోదావరిఖని/పెద్దపల్లి, అక్టోబర్16 (జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్):** రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ప్రజలకు మున్సిపల్ సేవలు సమర్ధవంతంగా అందించేందుకు వార్డు అధికారులు మరింత అంకితభావంతో పని చేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం మున్సిపల్ కమిషనర్ జె. అరుణ శ్రీ సూచించారు. గురువారం నగర పాలక సంస్థ కార్యాలయంలో వార్డు అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆస్తి పన్ను మరియు ట్రేడ్ లైసెన్స్ ఫీజులు లక్ష్యాల ప్రకారం వసూలు చేయాలని సూచించారు. భారీ బకాయిలు ఉన్న వారికి రెవెన్యూ రికవరీ చట్టం క్రింద నోటీసులు జారీ చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డివిజన్‌లలో పారిశుద్ధ్య నిర్వహణ పటిష్టంగా జరిగేలా చూడాలని, మున్సిపల్ సేవలకు సంబంధించి ప్రజలు దృష్టికి తెచ్చిన సమస్యలను తక్షణమే పరిష్కరించేలా చూడాలని ఆమె సూచించారు. అదనంగా, నిషేధిత ప్లాస్టిక్ వినియోగం గుర్తించిన సందర్భంలో సంబంధిత మెటీరియల్ స్వాధీనం చేసుకొని జరిమానాలు విధించాలని కమిషనర్ ఆదేశించారు. అలాగే బహిరంగ ప్రదేశాలలో చెత్త వేస్తే వారిపై అపరాధ రుసుము వసూలు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ మారుతి ప్రసాద్, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఆర్.ఓ ఆంజనేయులు, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, ఆర్.ఐలు శంకర్ రావు, ఖాజా, వార్డు అధికారులు, వార్డు అసిస్టెంట్‌లు పాల్గొన్నారు

## డిపో మేనేజర్లు, సూపర్వైజర్లతో సమీక్షా సమావేశం..



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ అక్టోబర్/ 16** కార్తీక మాసం సందర్భంగా భక్తుల కోరిక మేరకు పుణ్యక్షేత్రాలుకు బస్సులు నడుపుటకు ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరామ్ ఆసక్తి చూపారు .దానిలోని భాగంగా ఖమ్మం రీజినల్ మేనేజర్ ఆఫీస్ కార్యాలయం నందు రీజియన్ లో ఉన్న ఏడు డిపో మేనేజర్లు, సూపర్వైజర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.అలానే కార్తీక మాసంలో పుణ్యక్షేత్రాలైన అన్నవరం మరియు పంచారామాలకు సూపర్ లగ్జరీ, డీలక్స్ మరియు ఎక్స్ప్రెస్ సర్వీసులను కార్తీక మాసంలో ప్రతి ఆదివారం సాయంత్రం 8 గంటలకు జిల్లాలోని అన్ని బస్ స్టేషన్ నుండి బయలుదేరేలా అన్ని ఏర్పాట్లు చేయాలని డిపో సంబంధించిన పోస్టర్ను రీజనల్ మేనేజర్ కార్యాలయం నందు రీజనల్ మేనేజర్ సరిరామ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ మల్లయ్య , పర్సనల్ ఆఫీసర్ సంపత్ మరియు అన్ని డిపో మేనేజర్లు, సూపర్వైజర్లు పాల్గొన్నారు. పంచారామాలు వెళ్ళుటకు చార్జీలు పెద్దలకు 2300.00 పిల్లలకు 1200.00 రూపాయలు అన్నవరం వెళ్ళుటకు చార్జీలు పెద్దలకు 750.00 పిల్లలకు 420.00 రూపాయలు మాత్రమేనని తెలియజేశారు.

# రైతులకు మెరుగైన,నాణ్యమైన విద్యుత్ సేవలు

ఃరైతులకు ట్రాన్స్ఫార్మర్ల తరలింపులో ఇబ్బందులు కలగకుండ కొత్తగా వాహనాలను ఏర్పాటు చేశాం.
ఃజగిత్యాల సూపెరింటెండింగ్ ఇంజనీర్ బి. సుదర్శనం



**జగిత్యాల , అక్టోబర్ 16, అక్షరరేఖ న్యూస్** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి వెన్నెముకైన రైతులకు మరింత మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సేవలు అందిస్తున్నామని,ఆలాగే వ్యవసాయ సర్వీసుల మంజూరు యుద్ధ ప్రాతిపదికన రిలీజ్ చేస్తున్నామని సర్కిల్ జగిత్యాల సూపెరింటెండింగ్ ఇంజనీర్ బి. సుదర్శనం స్పష్టం చేశారు . సర్కిల్ పరిధిలో 2023 సంవత్సరంలో 1913 రిలీజ్ చేయగా 2024 సంవత్సరంలో 2426 సర్వీసులను రిలీజ్ చేశామని, 2025 ( అక్టోబర్ 16 వరకు ) 1552 తెలిపారు. 2023 సంవత్సరంతో పోల్చుకుంటే 2024 సంవత్సరంలో దాదాపు 513వ్యవసాయ సర్వీసుల రిలీజ్ పెరిగాయని తెలిపారు. 2023 నుండి 2024 సంవత్సరం వరకు 27 శాతంపెరగడం గమనార్హం అన్నారు . పోల్ లు , లైన్లు లేనటువంటి ఒక నెలలో సర్వీస్ రిలీజ్ చేస్తున్నామని వివరించారు.ఓఆర్సీ అమౌంట్ చెల్లించాల్సి ఉంటె 2 నెలలో మంజూరు అవుతున్నాయని పేర్కొన్నారు.ప్రతి వారం,నెలల వారీగా ప్రత్యేకంగా వ్యవసాయ సర్వీసుల మంజూరు పై సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. స్టోర్ లో కావాల్సిన మెటీరియల్ ముందే అందుబాటులో ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవడం వలనే ఎక్కడ మెటీరియల్ కొరత లేదని వివరించారు.ఎటువంటి మెటీరియల్ రైతులు కొనరాదని ,ఎవరు కూడా డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.ఎటువంటి ఇబ్బందులు ఏర్పడిన 1912 కి ఫోన్ చేసి తెలియపరచాలని కోరారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల జారీలో మరింత పారదర్శకత తీసుకువచ్చామని కొత్త కనెక్షన్ కొరకు నమోదు చేసుకున్నప్పటి నుంచి చేసుకున్నప్పటి నుంచి సర్వీస్ రిలీజ్ అయ్యే వరకూ ప్రతి దశలోనూ మొబైల్ నంబర్ కు అప్డేట్ మెసేజ్ లు తెలుగులో పంపిస్తున్నామన్నారు. ఈమెసేజ్ లో లింక్ కూడా పంపిస్తుండడంతో దానిని ఓపెన్ చేస్తే స్టేటస్ రిపోర్ట్ మొత్తం తెలిసేలా ఏర్పాట్లు చేశామన్నారు. మీ వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ కు సంబంధించి, ఎస్టిమేట్ మంజూరు అయినదని , ఒక వేళా ఓఆర్సీ చెల్లించేది ఉంటె దాని తాలూకు మొత్తం వివరాలు,డిమాండ్ నోటీస్, స్కెచ్, మంజూరైన మెటీరియల్స్ తదితర వివరాలు మెసేజ్ రూపకంగా వస్తుందని అన్నారు. అనంతరం మెటీరియల్ డ్రా, వర్క్ కంప్లీట్ ఆ తర్వాత సర్వీస్ కనెక్షన్ రిలీజ్ చేసి మెసేజ్ లను పంపిస్తారు. ఇలా ప్రతి దశలో మెసేజ్ లు,టీజీఎన్పీడీసీఎల్ కు చెందిన వెబ్ లింక్ కూడా పంపిస్తుండడంతో రైతులకు ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు. రైతుల నుంచి ఏమైనా డాక్యుమెంట్స్ తక్కువ జత చేసి ఉంటే వాటిని తెప్పించి తదుపరి దశకు తీసుకెళ్తున్నారు. మెటీరియల్ త్వరితగతిన రిలేజ్ అయ్యేలా ఈ స్టోర్ విధానాన్ని తీసుకువచ్చామని దీని ద్వారా కావాల్సిన మెటీరియల్ ను ఆన్ లైన్ ద్వారా రిజర్వ్ చేసుకొని మెటీరియల్ ను కావాల్సిన సమయంలో తీసుకొని పనులు ప్రారంభించడం వలన వెంటనే మంజూరుకు ఎంతగానో దోహద పడుతుందని తెలిపారు.పేపర్ పని లేకుండా ఆన్ లైన్ ద్వారాబుక్ చేసి మెటీరియల్ డ్రా చేసుకునే సౌలభ్యం విద్యుత్ శాఖ క్షేత్ర స్థాయి అధికారులకు, రైతుల సర్వీసుల మంజూరు వేగంగా జరుగుతాయని చెప్పారు.రైతులకు ట్రాన్స్ఫార్మర్ల తరలింపులో ఎటువంటి ఇబ్బందులు కలగకుండ కొత్తగా వాహనాలను ఏర్పాటు చేశామని ఎక్కడ ట్రాన్స్ఫార్మర్ చెడిపోయింది అని తెలియగానే వెంటనే డిపార్ట్మెంట్ వాహనం వెళ్లి కొత్త ట్రాన్స్ఫర్మర్ ను అక్కడ అమర్చుతారని తెలిపారు . రైతులకు ఇబ్బందులు లేకుండా నిబ్బదత్తో పని చేస్తున్నామని చెప్పారు. ట్రాన్స్ఫార్మర్ల మరమత్తులు పెంచడానికి కొత్తగా ఎస్పీఎం షెడ్ లు ఏర్పాటు చేశామని, తద్వారా త్వరితగతిన ట్రాన్స్ఫార్మర్ల మరమత్తులు చేపట్టి రైతులకు అందించడం జరుగుతుందని, ఎక్కడ ఆలస్యం కాకుండా మరమత్తు కేంద్రాలు ఎంతగానో దోహద పడుతున్నాయాని వివరించారు. రైతులకు మరింత చేరువై వారి సమస్యలను పరిష్కరించే దిశగా విద్యుత్ అధికారుల పొలంబాట కార్యక్రమాన్ని చేపట్టామని చెప్పారు . నేరుగా రైతులకు దగ్గరకు వెళ్లి వారికి ఉన్న విద్యుత్ సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తున్నామని చెప్పారు . ఇప్పటివరకు పొలం బాట కార్యక్రమాలు 140చేపట్టామని అన్నారు.విద్యుత్ ప్రమాదాలను నివారించడానికి వంగిన పోల్ లను, లూజ్ లైన్ లను సరిచేస్తున్నామని, మధ్య స్తంభాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు . తీగల మధ్య అవసరం ఉన్న చోట స్పేసర్స్ పెడుతున్నామని తెలిపారు. ఇప్పటివరకు లూజ్ లైన్లు 642వంగిన పోల్ లు. 165 మధ్య స్తంభాలు. 295. పెట్టినామని తెలిపారు.ఓవర్ లోడ్ ఉన్న ట్రాన్స్ఫార్మర్ల సామర్ధ్యాన్ని పెంచామని ఇప్పటివరకు 2024 సంవత్సరం లో 827 ట్రాన్స్ఫార్మర్లను పెట్టామని అదేవిధంగా 2025 సంవత్సరంలో ఇప్పటివరకు 831ట్రాన్స్ఫర్మర్లను క్షేత్ర స్థాయిలో పెట్టడం జరిగిందని చెప్పారు.వ్యవసాయ సర్వీసుల మంజూరుకు తీసుకోవాల్సిన అన్ని సత్వర చర్యలు తీసుకుంటూ త్వరితగతిన రిలేజ్ చేస్తున్నామని వివరించారు .రైతుల పట్ల నిబ్బద్దత వారి శ్రేయస్సు కోరుకుంటూ వారికి అనుగుణంగా ఎప్పటికప్పుడు అధిక ప్రాధాన్యత ఇస్తూ మంజూరు విషయంలో పెద్ద పీట వేస్తున్నామని ఈ సందర్భంగా సీఎండీ తెలిపారు.

## నీకు అధికమయ్యే ఆహారం అవతల ఆకలికి ఆశ్రయం కావచ్చు



**జగిత్యాల, అక్టోబర్16, అక్షరరేఖ న్యూస్** 2025 అక్టోబర్ 16 ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా ఆహార ప్రాముఖ్యత దాని విలువ వృథా నివారణపై అవగాహన కల్పించే ప్రయత్నాలు ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్నాయి. అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్న మహనీయుల మాట మన సంస్కృతిలో ఆహారం పట్ల ఉన్న గౌరవాన్ని ప్రతిబింబిస్తుంది. కానీ ఆధునిక జీవనశైలిలో ఆ విలువలు క్రమంగా కనుమరుగవుతున్నాయి. కమ్మని భోజనం చెత్తబుట్టల్లో పడిపోతున్న ఈ దృశ్యం మన మనస్సాక్షిని మెలకువ పరచాలి. కోట్లమంది ప్రజలు ఆకలితో అల్లాడుతున్న దేశంలో ఒక్క మెతుకైనా వృథా కావడం నైతిక నేరమే.ఇటీవలి అధ్యయనాల ప్రకారం భారతదేశంలో ఉత్పత్తి అవుతున్న ఆహారంలో సుమారు మూడవ వంతు వృథా అవుతోంది. వివాహాలు విందులు హోటళ్లలో వృథా అవుతున్న ఆహారం వల్ల ప్రతి సంవత్సరం కోట్ల రూపాయల విలువ గల ధాన్యం వ్యర్థమవుతోంది. మనలో ప్రతివ్యక్తి తినగలిగినంత మాత్రమే ప్లేట్‌లో పెట్టుకోవాలి మిగిలిన ఆహారాన్ని అవసరమైన వారికి పంచడం మన మానవతా ధర్మం. ఒకప్పుడు మన పూర్వీకులు ప్రధానంగా పప్పులు సజ్జలు జొన్నలు రాగులు వంటి ముతక ధాన్యాలను భుజించేవారు. ఇవి ఆరోగ్యానికి శ్రేయస్కరమై శక్తినిచ్చే ఆహారపదార్థాలు. కానీ నేడు ప్రజలు సన్నబియ్యానికి అలవాటు పడ్డారు. పప్పు ధాన్యాల వినియోగం తగ్గిపోవడం వల్ల పోషకాహార లోపం పెరుగుతోంది. వంటనూనెలు పాలు పాల ఉత్పత్తులు పండ్లు కూరగాయలు చేపలు గుడ్లు మాంసాలు వంటి పదార్థాలు ఆహారంలో భాగమైనా వాటి సమతౌల్యం కోల్పోతే శరీరానికి హాని కలుగుతుంది. ఆహార భద్రత అనేది కేవలం తినే ఆహారంపైనే కాదు ఉత్పత్తి నుంచి వినియోగం వరకు ప్రతి దశలో జాగ్రత్త అవసరం. రైతు కష్టం చెమట చుక్కలతో పండిన అన్నం ఒక్క గింజ కూడా వృథా కాకూడదు. మన భోజనపు అలవాట్లే దేశ ఆహార విధానాన్ని ప్రభావితం చేస్తాయి. అందువల్ల ఆకలికి తగినంత ప్లేట్‌లో పెట్టుకోండి ఆహారం వృథా చేయకండి అనే నినాదం ప్రతివారి జీవితంలో మార్గదర్శకంగా మారాలి. ఆహారాన్ని దైవస్వరూపంగా భావించే భారతీయ సంస్కృతికి ఇది ఒక జాగరణ పిలుపు. మన పిల్లలకు ఆహార విలువను పంట ఉత్పత్తి కష్టాన్ని ఆహార వృథా దుష్పరిణామాలను వివరించడం అవసరం. పాఠశాలల్లో కళాశాలల్లో కుటుంబాల్లో ఆహార సంరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. ప్రపంచ ఆహార దినోత్సవం అనేది కేవలం ఒక రోజు కాదు అది మన భవిష్యత్తును కాపాడే ఆలోచనా దిశ. మన తినుబండారాన్ని నియంత్రించడం ద్వారా మనం ఆకలితో ఉన్న వారిని సాయం చేయగలం. ఆహారాన్ని వృథా చేయకపోవడం అంటే మన మానవతా బంధాన్ని నిలబెట్టుకోవడం. నీకు అధికమయ్యే ఆహారం అవతల ఆకలికి అవసరం కావచ్చు ఆహారం దేవత దాన్ని గౌరవించు దాన్ని కాపాడు డాక్టర్ గంప విజయ్ కుమార్ సామాజిక వేత్త, విద్య వేత్త

## దీపావళి ఆఫర్ల పేరుతో సైబర్ మోసాలకు గురికాకండి

:జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, అక్టోబర్ 16(అక్షర రేఖ న్యూస్):** దీపావళి పండుగ సందర్భంగా "స్పెషల్ ఆఫర్"ల పేరుతో సైబర్ మోసగాళ్లు సోషల్ మీడియా, వాట్సాప్, ల ద్వారా నకిలీ వెబ్‌సైట్లు, లింకులు పంపి ప్రజలను మోసం చేస్తున్నారు. ఈ లింక్‌ల ద్వారా షాపింగ్ ఆఫర్లు, లాటరీలు, గిఫ్ట్ కూపన్లు వంటి ప్రలోభాలు చూపి డబ్బులు వసూలు చేస్తున్నారు. ఇలాంటి ఫేక్ లింక్‌లు లేదా వెబ్‌సైట్లలో మీ వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ వివరాలు ఇవ్వకూడదని ప్రజలకు జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ గారు సూచించారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో నివేదిక ప్రకారం, అక్టోబర్ 1 నుండి తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా 390 మంది బాధితులు ఈ రకమైన మోసాలకు గురై రూ. 8.5 లక్షలు కోల్పోయారు. జిల్లా ఎస్పీ గారి సూచనలు: అధికారిక వెబ్‌సైట్లు లేదా యాప్‌ల ద్వారానే షాపింగ్ చేయాలి. సోషల్ మీడియా లింక్‌లు, ఫైల్‌లు క్లిక్ చేయకూడదు. అధికారిక వెబ్‌సైట్లలో ఉన్న కస్టమర్ కేర్ నంబర్లను మాత్రమే ఉపయోగించాలి. ముందుగా చెల్లింపులు చేయకూడదుబీ సాధ్యమైనంత వరకు "ఐవశ్రీఅజవతీఎ " విధానాన్ని ఎంచుకోవాలి. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయాలి లేదా వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలి.

## నూతన ఓటర్లకు గుర్తింపు కార్డులను తపాల శాఖ ద్వారా అందించాలి


:రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, అక్టోబర్ 16(అక్షర రేఖ న్యూస్):** గురువారం హైదరాబాద్ లోని రాష్ట్ర ముఖ్య ఎలక్టోరల్ అధికారి కార్యాలయం నుండి ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల జిల్లా ఎన్నికల అధికారులు-కలెక్టర్లు, సహాయ ఎన్నికల అధికారులు, తహసిల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి మాట్లాడుతూ నూతనంగా ఓటర్లుగా నమోదైన ప్రతి ఒక్కరికి తపాలా శాఖ ద్వారా ఓటర్ గుర్తింపు కార్డులను పంపిణీ చేయాలని తెలిపారు. ఓటరు జాబితాలో 100 సంవత్సరాల ఆధారాలతో సమర్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలని, ఫారం 6, 7, 8 దరఖాస్తులను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి లిజిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్ ఆర్డీ వో లు, మెదక్ రమాదేవి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, తహసీల్దార్ లు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్రంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి పిలుపు...
ఏఐసిసి పరిశీలకులు మహేంద్రన్



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ వైరా అక్టోబర్ 16** తెలంగాణ రాష్ట్రంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఏఐసిసి పరిశీలకులు మహేంద్రన్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో ఏఐసీసీ..సంఘటన్ సృజన్ అభియాన్ లో భాగంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుని ఎన్నిక పార్టీ కార్యకర్తల అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐసీసీ అబ్జర్వర్ ఆశావాహుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐసిసి అబ్జర్వర్ మహేంద్రన్ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పి. దుర్గాప్రసాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ రవళి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐసిసి అబ్జర్వర్ మహేంద్రన్ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ పిలుపుమేరకు జిల్లా కమిటీ అధ్యక్షుని ఎన్నుకునేందుకు నియోజకవర్గాల స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు .ఈ సమావేశాలలో పార్టీ కోసం పనిచేసిన వ్యక్తులను జిల్లా అధ్యక్షునిగా ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు ఎంపిక విధానాన్ని నిర్ణయించేందుకు గ్రామస్థాయి నుంచి అభ్యర్థిని బలపరచడం జరుగుతుందని పార్టీ కోసం పనిచేసే వ్యక్తులను ఎన్నుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని కోరారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నూతి సత్యనారాయణ మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు బాలాజీ నాయక్ మండల కాంగ్రెస్ నాయకులు శ్రీలం వెంకట నర్సిరెడ్డి , వడ్డే నారాయణ,టౌన్ పార్టీ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు. పాల్గొన్నారు.

## పారదర్శక రెవిన్యూ పాలనే లక్ష్యంగా

పనిచేయాలి: అదనపు కలెక్టర్ నగేష్



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, అక్టోబర్ 16(అక్షర రేఖ న్యూస్):** గ్రామ పాలన అధికారులు సాదా బైనామా ఎంక్వైరీ పటిష్టంగా అమలు చేయాలి. చేగుంట మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అదనపు కలెక్టర్ నగేష్ తహసీల్దార్క్యార్యాలయంలో సమావేశ నిర్వహించి గ్రామ పాలన అధికారుల పనితీరు, ముఖ్యంగా గ్రామ పాలనాధికారులు సాదా బై నామ ఎంక్వైరీ పటిష్టంగా అమలు చేయాలని, తాసిల్దార్ కార్యాలయం ద్వారా ప్రజలకు అందుతున్న సేవలు,అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యాలయ రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. తహసీల్దార్ కార్యాలయంలో భూ సమస్యలపై పరిష్కారానికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. మోడ్యూల్ లో ఉన్న అన్ని రకాల దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలని , అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ , శివ ప్రసాద్, ఆర్. ఐ సంతోష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఆర్థిక ఆసరాను వెంటనే అందించాలి

:జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, అక్టోబర్ 16(అక్షర రేఖ న్యూస్):**గురువారం పాపన్నపేట మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఆలస్యం లేకుండా ఎప్పటికప్పుడు కొనుగోళ్లు జరగాలని... ఏ కేంద్రం లోను ఎలాంటి సమస్య రాకూడదని అధికారులకి తెలిపారు తేమ శాతాన్ని సరిగ్గా నిర్ధారించాలని...కొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు .కొనుగోలు కేంద్రలాలో సమస్య లు ఏమైనా ఎదురైతే తమ దృష్టి కి తీసుకవస్తే... తప్పకుండ పరిష్కరిస్తామని అక్కడ ఉన్న రైతులకు కలెక్టర్ తెలిపారు. ఇప్పటి వరకు వచ్చిన ధాన్యం వివరాలను , గన్ని సంచులకు సంబందించిన వివరాలని, రిజిస్టర్ లను, ఆన్లైన్ ప్రక్రియ ను ఈ సందర్భంగా కలెక్టర్ పరిశీలించారు. నాణ్యతగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరగాలని జిల్లా కలెక్టర్ అధికార ఆదేశించారు. పొడిచిన పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ఉన్న వారికి బిల్లులు సకాలంలో అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ లో ప్రజలతో మమేకం అవుతున్నా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ అక్టోబర్ 16** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం ఊపందుకుంది. ముఖ్యంగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి తో కలిసి నియోజకవర్గంలోని వెంగళరావు నగర్ డివిజన్ పరిధిలోని సిద్దార్థా నగర్ లో విస్తృత ప్రచారం చేపడుతున్నారు.. ఓటర్లను కలుస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు..ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని,రానున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని, పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని అభివృద్ధి ఈ 18 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని ఆయన తెలిపారు.

# 108 లో మహిళ ప్రసవం..




**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ తల్లాడ/అక్టోబర్/ 16** తల్లాడ మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో పురిటి నొప్పులతో బాధపడుతున్న ఇనపనూరి రమ్య కొరకు ఆశా కార్యకర్త 108 అంబులెన్స్ కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న తల్లాడ 108 సిబ్బంది ఈఎంటి ( ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ ). నల్లగట్ల రామారావు. పైలట్ ముళ్లపాటి నరసింహారావు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. అర్ధరాత్రి సమయంలో సైతం జిల్లా మేనేజర్ అవులూరి దుర్గాప్రసాద్. ప్రోగ్రామ్ మేనేజర్ పాటి.శివకుమార్ స్వామి పర్యవేక్షణలో నిరంతరం అందుబాటులో ఉన్నాము అని నిరూపించిన తల్లాడ.108 సిబ్బంది . తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామానికి చెందిన ఇనపనూరి రమ్య 22 సంవత్సరాలు. భర్త రమేష్. కుర్నవల్లి నుండి కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి వెళుతుండగా మార్గం మధ్యలో మూడవ కాన్పులో అంబులెన్స్ లోనే కాన్పు జరిగింది. పాప జన్మించింది. ఉమ్మనీరు తక్కువ ఉందని మెడ చుట్టూ బొడ్డుతాడు రెండుసార్లు చుట్టుకుపోయింది అని స్కానింగ్ లో ఉండటం వల్ల ఆందోళనలో ఉన్న కుటుంబ సభ్యులు. ఎంతో చాకచక్యంగా అనుభవంతో 108 కాల్ సెంటర్ లో ఉన్న డాక్టర్ల సూచనలతో క్షేమంగా డెలివరీ చేసిన 108 సిబ్బంది. కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారు. 108 అంబులెన్స్ సేవలు ఎల్లవేళలా అందుబాటులో ఉండటం వల్ల ప్రోగ్రాం మేనేజర్ పాటి. శివకుమార్ ని పలువురు అభినందించారు.

# పార్టీపరంగా 42శాతం

-మొదటిపేజీ తరువాయి

రానున్న రెండు రోజులు న్యాయ నిపుణులతో చర్చించి.. వారి సూచనలు తీసుకోనుంది. ఈనెల 19న గాంధీ భవన్‌లో టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశం నిర్వహించి.. అందులో ఈ అంశంపై చర్చించి నిర్ణయం ప్రకటించనుంది. ఈ మేరకు సచివాలయంలో గురువారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో చర్చించారు. పాత రిజర్వేషన్ల పద్ధతితోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని జీవో 9పై స్టే విధించిన సందర్భంగా హైకోర్టు.. పిటిషన్‌ను డిస్మిస్ చేస్తూ సుప్రీం కోర్టు స్పష్టం చేసిన అంశం ఈ సందర్భంగా చర్చకు వచ్చింది. ఉన్నత, సర్వోన్నత న్యాయస్థానాలు రెండూ పాత రిజర్వేషన్‌తోనే స్థానిక ఎన్నికలకు వెళ్లాలని సూచించిన నేపథ్యంలో.. ఆ ప్రకారమే ఎన్నికలకు వెళితే ఎలా ఉంటుందన్న చర్చ చోటు చేసుకుంది. స్థానిక ఎన్నికలు ఆలస్యం కావడం ద్వారా కేంద్రం నుంచి వచ్చే నిధులు పెండింగ్‌లో పడుతున్నాయని, స్థానిక పాలన కూడా కుంటుపడుతోందన్న చర్చ జరిగింది. న్యాయ పోరాటంలో ఫలితం తేలడానికి మరింత సమయం పట్టేందుకూ ఆస్కారం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో, పార్టీపరంగా స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వనున్నట్లు ప్రకటించి.. పాత రిజర్వేషన్ ప్రకారమే ఎన్నికలకు వెళ్లాలన్న అభిప్రాయం వ్యక్తమైంది. మెజారిటీ మంత్రులు ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేయగా.. కొద్దిమంది మాత్రం బీసీలకు చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు సాధించాకే స్థానిక ఎన్నికలకు వెళ్లాలన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

ఈ నేపథ్యంలో.. కేసు వాదించిన సీనియర్ న్యాయవాదులు, ఇతర న్యాయ నిపుణులతో చర్చించి వారి సలహా మేరకు ముందుకు వెళ్లాలని క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం జరిగింది. ఆదివారం టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ భేటీ నిర్వహించి..



అందులో తుది నిర్ణయం తీసుకోవాలని తీర్మానించారు. అనంతరం, ఈనెల 23వ తేదీనే మరోసారి క్యాబినెట్ సమావేశం కానుంది. అందులో చర్చించి దీనిపై అధికారిక నిర్ణయాన్ని ప్రకటిస్తారు. ఇప్పటి వరకు జరిగిన పార్టీ కమిటీ సమావేశాలన్నింటిలోనూ పార్టీ పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చి స్థానిక ఎన్నికలు త్వరితగతిన నిర్వహించాలని మెజార్టీ నేతలు అభిప్రాయ పడిన నేపథ్యంలో.. ఆదివారం జరగనున్న పీఏసీ భేటీలో నిర్ణయం లాంఛనమేనని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. బీసీ రిజర్వేషన్ల పెంపు జీవోపై హైకోర్టు స్టే ఇవ్వడంతో రాష్ట్ర ప్రభుత్వమే సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్‌ను వేసిందని, అయితే.. దానిని సుప్రీం కోర్టు కొట్టివేసిందని, కానీ.. పూర్తి వివరాలు ప్రభుత్వానికి ఇంకా అందలేదని, కోర్టు నుంచి పూర్తి వివరాలు అందిన తర్వాత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని గురువారం క్యాబినెట్ సమావేశం ముగిసిన తర్వాత మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు. కోర్టు కామెంట్లు చూసిన తర్వాత, న్యాయపరంగా, మిగతా సంఘాలతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. కాగా.. ఈనెల 23న మరోసారి క్యాబినెట్ సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించామన్నారు. అందులో బీసీ రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకుంటామన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత

హైదరాబాద్

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల్లో పోటీకి ఇద్దరు కంటే ఎక్కువ సంతానమున్నవారు అనర్హులన్న నిబంధనను ఎత్తివేసింది. గురువారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో క్యాబినెట్ సమావేశం జరిగింది. గురువారం సాయంత్రం 4.30 గంటల ప్రాంతంలో ప్రారంభమైన సమావేశం.. నాలుగు గంటలకుపైగా కొనసాగింది. అనంతరం మంత్రి వాకిటి శ్రీహరి, ఎంపీ బలరాం నాయక్‌తో కలిసి రెవెన్యూ, సమాచార–పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాబినెట్ వివరాలను విలేకరులకు వెల్లడించారు. "ప్రస్తుతం ఇద్దరికి మించి పిల్లలున్నవారు స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హులనే నిబంధన ఉంది. దీనిని మంత్రి వాకిటి శ్రీహరి మంత్రివర్గ భేటీలో ప్రస్తావించారు. ఈ అంశంపై మంత్రివర్గం పునరాలోచన చేసింది. రాష్ట్రంలో జనాభా నియంత్రణ కట్టుదిట్టంగా అమలవుతున్న తరుణంలో ఈ గరిష్ఠ పిల్లల నిబంధనను అమలు చేయాల్సిన అవసరం లేదనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. పైగా పలు వర్గాల నుంచి సీఎం, మంత్రులకు విజ్ఞప్తులు వచ్చాయి. దీంతో, ఈ నిబంధనను ఎత్తివేయాలని క్యాబినెట్ నిర్ణయించింది" అని వివరించారు.

**80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ**

రాష్ట్రంలో ఈ వానాకాలపు సీజన్‌కు సంబంధించి 80 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని సేకరించడానికి క్యాబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి పొంగులేటి వెల్లడించారు. రైతును రాజును చేయాలన్న ఉద్దేశంతో, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు వచ్చినా రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలని నిర్ణయించామన్నారు. "ఈ వానాకాలంలో మొత్తం 1.48 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుంది. దేశంలోనే ఇది రికార్డు స్థాయి ఉత్పత్తి. ఇందులో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని పౌర సరఫరాల విభాగం అంచనా వేసింది. ఇందులో 50 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. మరో 15 లక్షల మెట్రిక్ టన్నులను కూడా సేకరించాలంటూ కేంద్రానికి విజ్ఞప్తి చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది" అని వివరించారు. ఇక, ధాన్యం కొనుగోళ్లను పకడ్బందీగా నిర్వహించాలని, వ్యవసాయ, రెవెన్యూ, పౌర సరఫరాలు, రవాణా శాఖల సమన్వయంతో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు ప్రక్రియను చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. ధాన్యానికి చెల్లించే మద్దతు ధరతోపాటు సన్న వడ్లకు ఇచ్చే రూ.500 బోనస్ కూడా రైతుల ఖాతాల్లో వెంట వెంటనే జమ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేయాలని, ప్రతి కొనుగోలు కేంద్రం పర్యవేక్షణ, సమన్వయానికి ఒక్కో అధికారికి ప్రత్యేక బాధ్యతలు అప్పగించాలని



మంత్రివర్గం ఆదేశించిందని చెప్పారు.

**మెట్రో రైలుపై అధికారుల కమిటీ**

హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుందని మంత్రి పొంగులేటి వివరించారు. మెట్రో పార్ట్–2ఏ, పార్ట్–2బీ విస్తరణకు అడ్డంకిగా మారిన మొదటి దశను.. పీపీపీ మోడల్‌లో నిర్వహిస్తున్న ఎల్ అండ్ టీ నుంచి స్వాధీనం చేసుకునే విషయమై చర్చించామని, దీని సాధ్యాసాధ్యాలపై లోతుగా అధ్యయనం చేసేందుకు ఉన్నత అధికారుల కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించామని చెప్పారు. సీఎస్ చైర్మన్‌గా ఏర్పాటు చేసే ఈ కమిటీలో ఆర్థిక, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శులు, న్యాయ శాఖ కార్యదర్శి, మెట్రో ఎండీ, పట్టణ రవాణా ప్రభుత్వ సలహాదారు సభ్యులుగా ఉంటారన్నారు. అధికారుల కమిటీ తన రిపోర్టును ఆర్థిక వనరుల సమీకరణ క్యాబినెట్ సబ్ కమిటీకి అందిస్తుందని, కమిటీ సిఫారసుల ఆధారంగా మెట్రోను ఎల్ అండ్ టీ నుంచి స్వాధీనం చేసుకునే విషయంలో తుది నిర్ణయం తీసుకోవాలని మంత్రివర్గం తీర్మానించిందని చెప్పారు.

**మంత్రివర్గ సమావేశంలో నిర్ణయాలు ఇవే!**

హుజూర్‌నగర్, కొడంగల్, నిజామాబాద్‌లలో 3 వ్యవసాయ కాలేజీలు.

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి డిసెంబరు 9 నాటికి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా డిసెంబరు 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ప్రజా పాలన– ప్రజా విజయోత్సవాలను నిర్వహించాలని నిర్ణయం.

భద్రాద్రి–కొత్తగూడెం జిల్లా జూలూరుపాడులోని ఏన్కూర్ మార్కెట్ యార్డ్‌కు పది ఎకరాల భూమిని కేటాయిస్తూ క్యాబినెట్ తీర్మానం.

నల్సార్ న్యాయ విశ్వ విద్యాలయానికి మరో 7 ఎకరాల భూమి కేటాయింపు.

నల్సార్ యూనివర్సిటీ అడ్మిషన్లలో ఇప్పుడు తెలంగాణ స్థానికులకు కేటాయించిన 25 శాతం సీట్ల కోటాను 50 శాతానికి పెంచాలని తీర్మానం.

రాష్ట్రంలో హ్యామ్ మోడ్‌లో మొదటి దశలో రూ.10,547 కోట్లతో 5,566 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణ టెండర్లకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. జాతీయ రహదారులు, జిల్లా, మండల కేంద్రాలు, పర్యాటక ప్రాంతాలు, ఇతర రాష్ట్రాలతో అనుసంధానమయ్యే రహదారులకు సంబంధించి అభివృద్ధి, విస్తరణ పనులు చేపడతారు. కొన్నిటిని రెండు, మరికొన్నిటిని నాలుగు లేన్లుగా విస్తరిస్తారు. ఈ నిర్ణయంపై సంబంధిత శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రోడ్లు దేశానికే రోల్ మోడల్‌గా నిలుస్తాయంటూ ఈ అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రి, సహచర మంత్రివర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్అండ్‌బీ సర్కిళ్ల వారీగా మొత్తం 32 ప్యాకేజీల్లో పనులు చేపడతామని, మొదటి దశలో 10 ప్యాకేజీ పనులను వెంటనే ప్రారంభించేలా చర్యలు చేపట్టనున్నట్లు వివరించారు. వారం రోజుల్లో టెండర్ ప్రక్రియ ప్రారంభం అవుతుందన్నారు. రాబోయే రెండున్నరేళ్లలో అన్ని రోడ్లు పూర్తి చేస్తామని చెప్పారు.

ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్‌పేట ఓఆర్ఆర్, ప్యారడైజ్ జంక్షన్ నుంచి డెయిరీ ఫాం రోడ్ వరకు నిర్మించే ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి రక్షణ శాఖ భూములను వినియోగించుకుంటున్నందున... ప్రత్యామ్నాయంగా 435.08 ఎకరాలను ఆ శాఖకు అప్పగిస్తూ క్యాబినెట్ తీర్మానం చేసింది.

కృష్ణా–వికారాబాద్ బ్రాడ్ గేజ్ రైలు మార్గం నిర్మాణానికి సంబంధించి 845 హెక్టార్ల భూ సేకరణకు అయ్యే రూ.438 కోట్ల వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించేందుకు అంగీకరించింది.

మన్ననూర్–శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి సంబంధించి మొత్తం వ్యయంలో మూడో వంతు నిధులను రాష్ట్ర ప్రభుత్వం భరించేందుకు అంగీకరిస్తూ తీర్మానం

## 50 శాతం మించొద్దు..

-మొదటిపేజీ తరువాయి

రాజ్యాంగ ధర్మాసనం స్పష్టం చేసిందని గుర్తుచేశారు. వికాస్ కృష్ణారావ్ గవాలి కేసు తీర్పు కూడా ఇదే విషయాన్ని బలపరుస్తోందన్నారు. అంతేగాక ఈ వ్యవహారంలో రాజకీయ ఏకాభిప్రాయం సాధ్యమైందని చెప్పారు. అసెంబ్లీలో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా బీసీ రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదం తెలిపాయని, అయితే గవర్నర్, రాష్ట్రపతి వద్ద బిల్లులు పెండింగ్‌లో ఉండటం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని వివరించారు. బిల్లును సవాల్ చేయకుండా, దాని ఆధారంగా జారీ చేసిన జీవోను సవాల్ చేయడం సరికాదని సింఘ్వీ వాదించారు. ఇంతటి విస్తృత కసరత్తు తర్వాత, ఎలాంటి సహేతుక కారణాలు చూపకుండా హైకోర్టు స్టే విధించడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు.

**కోటా 50% పరిమితి దాటరాదు: ప్రతివాదుల వాదన**

ప్రతివాది మాధవరెడ్డి తరఫు సీనియర్ న్యాయవాది గోపాల్ శంకరనారాయణ ప్రభుత్వ వాదనలను తీవ్రంగా వ్యతిరేకించారు. రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదని సుప్రీంకోర్టు అనేక తీర్పుల్లో స్పష్టం చేసిందన్నారు. కృష్ణమూర్తి కేసు తీర్పును ఉటంకిస్తూ 'షెడ్యూల్డ్ ఏరియాలు, గిరిజన ప్రాంతాల్లో మాత్రమే 50 శాతానికి మించి రిజర్వేషన్లు పెంచుకోవడానికి అనుమతి ఉంది. జనరల్ ఏరియాల్లో ఈ పరిమితిని దాటడానికి వీల్లేదు. తెలంగాణలో అలాంటి షెడ్యూల్ ఏరియాలు లేవు. కృష్ణమూర్తి కేసులో సుప్రీంకోర్టు ఇదే తీర్పును వెల్లడించింది'అని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. ట్రిపుల్ టెస్ట్‌లో కూడా మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదనేది ఒక కీలకమైన షరతు అని, దాన్ని ప్రభుత్వం ఉల్లంఘించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇతర రాష్ట్రాల ఉదంతాలను ప్రస్తావిస్తూ.. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌ల్లో కూడా రిజర్వేషన్ల పెంపును సుప్రీంకోర్టు తిరస్కరించి, 50 శాతం పరిమితికి లోబడే ఎన్నికలకు వెళ్లాలని ఆదేశించిందని గుర్తుచేశారు.

**ధర్మాసనం కీలక వ్యాఖ్యలు**

ఇరుపక్షాల వాదనలను విన్న ధర్మాసనం, రాష్ట్ర ప్రభుత్వ వాదనలతో విభేదించింది. 'ఎస్టీ ప్రాంతాల్లోనే రిజర్వేషన్ల పెంపునకు మినహాయింపులు ఉన్నాయి కదా?'అని పేర్కొంది. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పులను, ముఖ్యంగా కృష్ణమూర్తి కేసులో స్థానిక సంస్థల రిజర్వేషన్లపై నిర్దేశించిన 50 శాతం పరిమితిని ధర్మాసనం పునరుద్ఘాటించింది. ఈ అంశం హైకోర్టులో విచారణ దశలో ఉన్నందున హైకోర్టు ఇచ్చిన స్టే ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోవడానికి ఎలాంటి కారణాలు కనబడటం లేదంటూ తెలంగాణ ప్రభుత్వ పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు ప్రకటించింది. అయితే తమ ఆదేశాలతో సంబంధం లేకుండా కేసు మెరిట్స్ ఆధారంగా తదుపరి విచారణను కొనసాగించాలని హైకోర్టుకు సూచించింది. ఈ తీర్పుతో రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు ప్రస్తుతమున్న రిజర్వేషన్ల విధానం ప్రకారమే జరగనున్నాయి.

## ఉప ఎన్నికలో సీపీఎం మద్దతు కోరిన కాంగ్రెస్

-మొదటిపేజీ తరువాయి

దృష్టికి తీసుకెళ్లేలా కార్యాచరణ రూపొందిస్తే బాగుంటుందని సీపీఎం నేతలు మహేశ్‌కుమార్‌గౌడ్‌కు సూచించారు. ఈ నెల 18న బీసీ జేఏసీ ఇచ్చిన తెలంగాణ బంద్‌కు మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా సీపీఎం ప్రదర్శనలు, ర్యాలీలు నిర్వహిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు టి.జ్యోతి, బండారు రవి కుమార్, టి.సాగర్, ఎండి.అబ్బాస్, డీజీ నరసింహారావు, పి.ఆశయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాపై జోక్యం చేసుకోలేం

హైదరాబాద్

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బోగస్ ఓట్లపై బీఆర్ఎస్ అభ్యర్థి సమర్పించిన ఫిర్యాదుపై ఎన్నికల కమిషన్ చర్యలు ప్రారంభించినందున తమ జోక్యం అవసరం లేదని హైకోర్టు అభిప్రాయపడింది. ఓటర్ల నమోదు, తొలగింపు నిరంతర ప్రక్రియ అని, ఈ నెల 21 వరకు సమయం ఉన్నందున సరైన చర్యలు తీసుకోవాలని ఈసీని ఆదేశించింది. ఒకసారి ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత అత్యంత అనివార్యమైతే తప్ప న్యాయస్థానాలు జోక్యం చేసుకోవద్దన్న సుప్రీంకోర్టు మార్గదర్శకాలను ప్రస్తావించింది. కోర్టు ఉత్తర్వుల కారణంగా ఎన్నికల ప్రక్రియలో జాప్యం జరగకుండా చూసుకోవాలని సుప్రీం హెచ్చరించిందని వ్యాఖ్యానించింది. ఇక ఈ పిటిషన్‌లో ప్రత్యేక ఉత్తర్వులు ఇవ్వాల్సిన అవసరం లేదంటూ విచారణ ముగించింది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బోగస్ ఓట్లతోపాటు బయటి వ్యక్తుల పేర్లు చేర్చారంటూ మాగంటి సునీతతోపాటు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జీఎం మోహియుద్దీన్ ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది.

**వాదనలేంటంటే...**

పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది దామ శేషాద్రినాయుడు వాదనలు వినిపిస్తూ.. 'బీఆర్ఎస్ అభ్యర్థి ఈసీ అధికారిక వెబ్‌సైట్ నుంచి ఓటర్ల జాబితాను తీసుకున్నారు. నియోజకవర్గంలో 12 వేల బోగస్ ఓట్లతోపాటు బయటి వ్యక్తులు జాబితాలో ఉన్నారు. దీనిపై ఈసీకి ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు చేపట్టకుండా నిష్క్రియాత్మకంగా వ్యవహరిస్తోంది. అధికార పార్టీ తో కుమ్మక్కైన ఈసీ ఓటర్ల జాబితా సమగ్రతను దెబ్బతీసేలా ఎన్నికల దుర్వినియోగానికి పాల్పడింది. బోగస్ ఓట్లు తొలగించి.. నవంబర్ 11న ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేలా ఈసీని ఆదేశించాలి'అని చెప్పారు. ఈసీ తరఫున సీనియర్ న్యాయవాది అవినాశ్ దేశాయ్ వాదనలు వినిపిస్తూ.. 'ఓటర్ల నమోదు, తొలగింపు ప్రక్రియ నిరంతరం సాగుతుంది. ఈ నెల 21న నామినేషన్లు పూర్తయ్యే వరకు సవరణకు అవకాశం ఉంది. జాబితాపై పరిశీలన చేసి చర్యలు తీసుకుంటాం. సెప్టెంబర్ 2న ఈసీ విడుదల చేసిన ప్రాథమిక జాబితా ప్రకారం 3.92 లక్షల ఓటర్లున్నారు. సవరణల తర్వాత 6,976 మందిని కొత్తగా చేరగా, 663 మందిని తొలగించారు. తుది ఓటర్ల జాబితా సెప్టెంబర్ 30న ప్రచురించాం. మొత్తం ఓటర్ల సంఖ్య 3.99 లక్షలు. జాబితాపై ఓటర్ల నుంచి ఎలాంటి ఫిర్యాదు అందలేదు. 12వేల బోగస్ ఓట్లు చేర్చారన్న వాదన సమర్థనీయం కాదు'అని చెప్పారు. వాదనలు విన్న ధర్మాసనం.. ఈసీ చర్యలు ప్రారంభించినందున ప్రత్యేక ఉత్తర్వులు అనవసరం లేదని పేర్కొంది. పిటిషనర్లు తమ ఫిర్యాదుపై చర్యలకు వేచిచూడకుండా కోర్టును ఆశ్రయించారని చెప్పింది.

## శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్.. వ్యయంలో 50శాతం రాష్ట్రవాటా

హైదరాబాద్

తెలంగాణ నుంచి శ్రీశైలం మార్గంలోని అభయారణ్యంలో తలపెట్టిన ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ వ్యయంలో సగం ఖర్చును భరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. గురువారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో దీనికి ఆమోదం లభించింది. తెలంగాణ నుంచి శ్రీశైలంతోపాటు ఏపీలోని పలుప్రాంతాలు వెళ్లేందుకు ప్రస్తుతమున్న ఇబ్బందులను తొలగించేలా రూ.7,700 కోట్లతో ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. నాగర్‌కర్నూల్ జిల్లాలోని మన్ననూర్ చెక్‌పోస్టుకు కొంచెం ముందు బ్రాహ్మణపల్లి వద్ద ప్రారంభమై ఈగలపెంట తరువాత ఈ కారిడార్ ముగుస్తుంది. మొత్తం మార్గం 54 కిలోమీటర్లుకాగా, అందులో ఎలివేటెడ్ విభాగం 45.42 కిలోమీటర్లు ఉంటుంది. జాతీయ రహదారి కింద దీని నిర్మాణం చేపట్టాలని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించగా.. అది అంత లాభదాయకం కాకపోవచ్చని కేంద్రం అభిప్రాయం వ్యక్తం చేసింది. ఈ క్రమంలో సగం నిధులు భరించేందుకు రాష్ట్రం సిద్ధమైంది. ఈ 50శాతంలో 33శాతం మేర అంటే సుమారు రూ.2,541కోట్లను నేరుగా, మరో 17శాతం వాటాను ప్రాజెక్టు నిర్మాణ సామాగ్రి, ఇతర అంశాల్లో పన్ను మినహాయింపు కింద భరించనుంది. సగం వాటా రాష్ట్రం భరిస్తుండటంతో ఎలివేటెడ్ కారిడార్‌కు త్వరలోనే కేంద్ర అనుమతి వచ్చే అవకాశం ఉందని అధికార వర్గాలు చెబుతున్నాయి. శ్రీశైలం మార్గంలో ఎలివేటెడ్ కారిడార్ నిర్మించనున్నారని, సగం ఖర్చు భరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోందని ఆంధ్రజ్యోతి సెప్టెంబరు 25వ తేదీనే కథనం ప్రచురించింది.

# వార్షిక తనిఖీలలో భాగంగా నార్సింగి పోలీస్ స్టేషన్‌ను ఇన్స్పెక్షన్ చేసిన జిల్లా ఎస్పీ

డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ గారు

మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, అక్టోబర్ 16(అక్షర రేఖ న్యూస్): వార్షిక తనిఖీలలో భాగంగా నిన్న జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ నిజంపేట్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ ఆవరణ పరిశుభ్రత, సిబ్బంది బ్యారక్స్, స్టేషన్ రికార్డులు పరిశీలించారు. సిబ్బంది కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేసి వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న స్వాధీనం చేసుకున్న/కేసులో ఉన్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ రికార్డులను తనిఖీ చేస్తూ ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు జరగాలని, స్టేషన్‌కు వచ్చిన ప్రతి దరఖాస్తు ఆన్లైన్‌లో నమోదు చేయాలని ఎస్.హెచ్.ఓ. సృజన గారికి సూచించారు. విలేజ్ పోలీస్ అధికారులకు తాము కేటాయించిన గ్రామాలపై పూర్తి అవగాహన ఉండాలని, గ్రామ పెద్దలతో, యువతతో సత్సంబంధాలు కలిగి ఉండాలని సూచించారు. స్టేషన్ పరిధిలో గల కేడి, సస్పెక్ట్, రౌడీలను తరచూ చెక్ చేసి ఆన్లైన్‌లో నమోదు చేయాలని, అనుమానితులను పాపిలోన్ డివైస్ ద్వారా చెక్ చేయాలని ఆదేశించారు. ఆస్తి సంబంధిత నేరాలు జరిగే ప్రాంతాలను హాట్ స్పాట్స్గా గుర్తించి నిఘా కట్టుదిట్టం చేయాలని, సీసీ కెమెరాల ఏర్పాటు కోసం కృషి చేయాలని సూచించారు. స్టేషన్ రికార్డులైన పార్ట్ 15 పెండింగ్ లేకుండా చూసుకోవాలని, పెండింగ్ కేసులపై సమీక్ష జరిపి లాంగ్ పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. సైబర్ నేరాల నివారణకు స్కూల్స్, కళాశాలలు, పని ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా ప్రతి రోజు వాహనాల తనిఖీ నిర్వహిస్తూ, అనుమానాస్పద వాహనాలను అదుపులోకి తీసుకోవాలని అన్నారు. బ్లూ కోల్ట్స్ సిబ్బంది ప్రతి పాయింట్‌ను తనిఖీ చేయాలని, డయల్-100 కాల్స్‌కు త్వరితగతిన స్పందించాలని ఆదేశించారు. ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ అందుబాటులోకి తెచ్చిన 2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, , ఈ-సాక్ష్య, టెక్ డాటం, దర్పణ్, , సైబర్ క్రైమ్ టూల్స్, పోర్టల్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్, బాడీ ఓన్ కెమెరాలు వంటి అన్ని రకాల సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లపై పూర్తి స్థాయి పట్టు సాధించి, నేరాల నియంత్రణలో వినియోగించాలని సిబ్బందికి ఆదేశించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ గారు విధి నిర్వాహణలో అంకిత భావంతో పని చేయాలని, ఎవరికైతే ఏ



విధులు కేటాయించబడతాయో వాటిని సమయానికి పూర్తి చేయాలని సూచించారు. సిబ్బంది యొక్క పిల్లల చదువుల గురించి అడిగి తెలుసుకుని, ఉన్నత చదువులు చదివిస్తున్న సిబ్బందిని అభినందించారు. విధుల పరంగా లేదా వ్యక్తిగతంగా ఎలాంటి సమస్య ఉన్నా నేరుగా తాను అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ తనిఖీలలో ఎస్పీ గారి వెంట తూప్రాన్ డీఎస్పీ శ్రీ నరేందర్ గౌడ్ గారు, రామాయంపేట్ సీఐ శ్రీ వెంకట రాజా గౌడ్ గారు, ఎస్బీ ఇన్స్పెక్టర్ శ్రీ సందీప్ రెడ్డి గారు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మెటా ఫండ్ పేరుతో ఆన్‌లైన్ కాయిన్ మోసం

**కింగ్‌పిన్ అరెస్ట్**

**సుమారు రూ. 25 నుండి 30 కోట్ల వరకు పెట్టుబడులు పెట్టి మోసపోయిన బాధితులు?**

**కరీంనగర్ :** ఆన్‌లైన్‌లో మెటా ఫండ్ అనే నకిలీ కాయిన్ యాప్‌ను సృష్టించి, అధిక లాభాల ఆశ చూపి ప్రజల నుండి సుమారు రూ. 25 కోట్ల నుండి 30 కోట్ల వరకు పెట్టుబడులు వసూలు చేసి మోసం చేసిన కేసులో ప్రధాన నిందితుడు వరాల లోకేశ్వర్‌రావు మల్కాజ్‌గిరి, హైదరాబాద్ నివాసి ను కరీంనగర్ పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు.సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌ల తయారీలో నైపుణ్యం కలిగిన లోకేశ్వర్‌రావు, కరీంనగర్‌కు చెందిన తులసి ప్రకాష్, బూర శ్రీధర్, దాసరి రాజు, దాసరి రమేష్, కట్ల సతీష్ లతో కలిసి ఈ మోసానికి ప్రణాళిక రచించారు.మోసం వివరాలు:లోకేశ్వర్‌రావు నకిలీ మెటా ఫండ్ ఆన్‌లైన్ యాప్‌ను, కాయిన్లను సృష్టించారు. రూ. 90,000 పెట్టుబడికి 1,000 కాయిన్లు ఇస్తామని, నెల రోజుల్లో మూడు రెట్లు లాభంతో అమ్ముకోవచ్చని ప్రజలను నమ్మించారు. బాధితులను నమ్మించడానికి రిసార్ట్‌లు, గోవా, విదేశీ ట్రిప్‌లకు తీసుకెళ్లి ప్రలోభాలకు గురిచేశారు. బాధితుల నుండి డబ్బును నగదు రూపంలో తీసుకుని, కేవలం ఆన్‌లైన్‌లో నకిలీ ఐడీలు, కాయిన్లను కేటాయించారు. డబ్బు విత్‌డ్రా చేయలేని విధంగా యాప్‌ను రూపొందించారు.చివరికి యాప్‌ను ఆన్‌లైన్ నుండి తొలగించి ప్రజలను మోసం చేశారు.దర్యాప్తు, అరెస్ట్‌లు:కరీంనగర్ రూరల్ మరియు కరీంనగర్-ఎఎ టౌన్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. ప్రాథమిక దర్యాప్తులో తులసి ప్రకాష్, బూర శ్రీధర్, దాసరి రాజు, దాసరి రమేష్, కట్ల సతీష్‌లను గతంలోనే అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు. దర్యాప్తులో భాగంగా ప్రధాన నిందితుడు వరాలు: లోకేశ్వర్‌రావును బుధవారం ఎల్.యం.డి. అలుగునూరు వద్ద అరెస్ట్ చేశారు.

# వైరా మున్సిపాలిటీలో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ చేపట్టాలి.

అవినీతి అధికారులు, ఉద్యోగులపై
కఠిన చర్యలు తీసుకొవాలి...
అవినీతికి గురైన ప్రజల డబ్బును రికవరీ చేయాలి...
సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ డిమాండ్ ..
సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో వైరా మున్సిపాలిటీ
కార్యాలయం వద్ద ఆందోళన, వినతి ..



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ వైరా అక్టోబర్ 16** వైరా మున్సిపాలిటీలో లక్షల రూపాయలు ప్రజా సొమ్ము అవినీతి జరిగిందని, జరిగిన అవినీతిపై ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టాలని, బాధ్యులైన అధికారులు, ఉద్యోగులపై చర్యలు తీసుకొవాలని, అవినీతికి గురైన ప్రజల డబ్బును అంతా రికవరీ చేయాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్యాలయం వద్ద అవినీతిపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేశారు. అనంతరం వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు అధ్యక్షతన జరిగిన ఆందోళనలో భూక్యా వీరభద్రం, సుంకర సుధాకర్ మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీ ఏర్పడిన ఏడు సంవత్సరాల కాలంలో కోట్ల రూపాయల అవినీతి మున్సిపాలిటీలో జరిగిందని, పైస్థాయి అధికారులు కఠినంగా చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో మున్సిపాలిటీలో అవినీతి రాజ్యమేలుతుందని వారు ఆరోపించారు. అధికార పార్టీ ప్రజా ప్రతినిధుల అండదండలతో కొంతమంది అధికారులు, ఉద్యోగులు విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతున్నారని విమర్శించారు. వైరా మున్సిపాలిటీలో జరిగిన 54 లక్షల రూపాయల అవినీతిపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్రంగా విచారణ చేపట్టి సంబంధించిన అధికారులు, ఉద్యోగులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తూతూ మంత్రంగా విచారణ చేస్తే అవినీతిని అరికట్టలేరని అన్నారు. జరిగిన అవినీతిని ప్రజలకు తెలిసే విధంగా బహిర్గతం చేసి, అవినీతికి పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకుంటేనే అవినీతి అడ్డుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. సిపిఎం ఆధ్వర్యంలో గతం నుంచి అనేకసార్లు మున్సిపాలిటీ అవినీతి, అక్రమాలపై ఆందోళనలు, పోరాటాలు చేసామని గుర్తు చేశారు. ప్రభుత్వం, ఉన్నత స్థాయి అధికారులు వెంటనే స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సిపిఎం ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున అవినీతిపై ఆందోళన, పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. అనంతరం వైరా మున్సిపాలిటీ కమీషనర్ గురులింగంకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు మచ్చా మణి, వైరా పట్టణ కమిటీ సభ్యులు హరి వెంకటేశ్వరరావు, పైడిపల్లి సాంబశివరావు, సంక్రాంతి నరసయ్య, గుడిమెట్ల మోహన్ రావు, కొంగర సుధాకర్, షేక్ నాగుల్ పాషా, తోట కృష్ణవేణి, కామినేని రవి, శాఖా కార్యదర్శులు సంక్రాంతి పురుషోత్తమరావు, బెజవాడ వీరభద్రరావు, కంసాని మల్లికాంబ, ఓర్సు సీతారాములు, సీనియర్ సభ్యులు షేక్ జమాల్ సాహెబ్, కురుగుంట్ల రుద్రాక్షల నరసింహచారి తదితరులు పాల్గొన్నారు.

# సమాజ హితం లక్ష్యంగా పెట్టుకొని ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధికి విరాళాలు

**కోరుట్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి**

**కోరుట్ల :** సమాజ హితాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కి విరాళంగా అందిస్తున్నామని కోరుట్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి అన్నారు. కోరుట్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం కల్లూర్ రోడ్ ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల పాఠశాలకు లయన్ మంచాల జగన్ విరాళానీగా ఇచ్చారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ అనేది కేవలం సేవా సంస్థ సమాజంలో ఎక్కడ అవసరం ఉందో అక్కడ సాయం చేసేలా భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు విస్తృతంగా కొనసాగిస్తామన్నారు. లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320జి చీఫ్ కో- ఆర్డినేటర్ లయన్ మంచాల జగన్ సమాజ హితాన్ని దృష్టిలో పెట్టుకొని పాఠశాలలకు మైక్ విరాళంగా అందించారన్నారు. సేవామూర్తి జగన్ ను పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు, లయన్స్ క్లబ్ సభ్యులు ఘన సన్మానం చేశారు. సేవాభావంతో పని దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎలేటి లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షులు గుంటుక మహేష్, పాఠశాల హెచ్ ఎం వడ్లకొండ గంగాధర్, క్లబ్ సభ్యులు బెజ్జంకి శ్రీనివాస్ రావు, కూడెల రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడానికి ముందునీటామని అన్నారు. అవసరాన్ని తీర్చిన లయన్స్ క్లబ్‌కు, ముఖ్యంగా లయన్ మంచాల జగన్ కు, విద్యా




రంగానికి ఇలాంటి సహకారం చాలా గొప్పదన్నారు. ప్రభుత్వ పాఠశాలకు డొనేషన్ అందించిన జగన్ కు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. విద్యార్థులు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ఇకపై పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు, సమావేశాలు మరింత ఉత్సాహభరితంగా సాగుతాయని పేర్కొన్నారు.

## ఉపాధ్యాయులకు సృజనాత్మకత అవసరం..

ఉమ్మడి ఖమ్మం ఆర్ సిఓ
సి హెచ్ రాంబాబు..



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ అక్టోబర్/16** మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ గురుకులపాఠశాల రఘునాథపాలెం(బాలురు)లో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న జి లివిన్ స్టన్ తయారుచేసిన సోషల్ స్టడీస్ మంత్లీ మ్యాగజిన్ నీ ఉమ్మడి ఖమ్మం జిల్లా బీసీ గురుకులాల ఆర్ సి ఓ రాంబాబు ఆవిష్కరించారు .ఆయన మాట్లాడుతూ నేటి సోషల్ మీడియా యుగంలో ఉపాధ్యాయులకు సృజనాత్మకత అవసరమని అది బోధనలో సులభతరం చేస్తుందని విద్యార్థులని ఆకట్టుకుంటుందని అన్నారు. లివింగ్ మాట్లాడుతూ ఆర్ సి ఓ చేతుల మీద ఆవిష్కరించినందుకు సంతోషంగా ఉంది అని మరియు మ్యాగజిన్ తయారీ చేయటానికి నన్ను ప్రోత్సహించిన మా పాఠశాల ప్రిన్సిపాల్ రాము కి ఏటీపీ భాషా సార్ కి తోటి ఉపాధ్యాయుల అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాము పాల్గొన్నారు.

## త్రివేణిలో భారత క్షిపణి పితామహుడు ఎ పి జె అబ్దుల్ కలాం జయంతి వేడుకలు..







**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ అక్టోబర్/ 16** భారత క్షిపణి పితామహుడు మిస్సైల్ మాన్ ఆఫ్ ఇండియా గా పేరొందిన భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా కలాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా త్రివేణి పాఠశాల పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ భారతదేశపు మిస్సైల్ మ్యాన్ గా పేరుగాంచిన కలామ్ ముఖ్యంగా బాలిస్టిక్ క్షిపణి, ప్రయోగ వాహన సాంకేతికత అభివృద్ధికి కృషిచేశారు. 1998లో భారతదేశ పోఖ్రాన్- అణు పరీక్షలలో కీలకమైన, సంస్థాగత, సాంకేతిక, రాజకీయ పాత్ర పోషించాడు. కలామ్ తన పుస్తకం ఇండియా 2020 లో 2020 నాటికి భారతదేశాన్ని ఒక అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి అభివృద్ధి ప్రణాళికలు సూచించారు. భారతదేశపు అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్నతో సహా అనేక ప్రతిష్ఠాత్మక అవార్డులను అందుకున్నారు అని తెలియజేశారు. ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కలామ్ రాజకీయంగా భారత దేశం అంతర్జాతీయ సంబంధాలలో మరింత దృఢమైన నిర్ణయాలు తీసుకుని నిర్ణయాత్మక పాత్ర పోషించాలని కోరుకున్నారని, తాను సుదీర్ఘ కాలం కృషి చేసి అభివృద్ధి చేసిన అణ్వాయుధ కార్యక్రమం, కాబోయే ప్రపంచ ప్రబల శక్తిగా భారతదేశ స్థానాన్ని సుస్థిరం చేసే సాధనాల్లో ఒకటిగా అతను భావించారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇండియన్ లిటరసీ ప్రాజెక్ట్ సందర్శించిన నాలెడ్జ్ హబ్ మేనేజర్ రవిమణి

**వనపర్తి :** ఇండియా లిటరసీ ప్రాజెక్ట్ బెంగళూరు వారి సహకారంతో వనపర్తి జిల్లాలో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలోనిర్వహిస్తున్న ప్రోగ్రాంలో భాగంగా నాలెడ్జ్ ఆఫ్ మేనేజర్ రవిమణి రెండు రోజులు అంగన్వాడి సెంటర్స్, సైన్స్ కిట్స్ ,కంప్యూటర్ హబ్ ఐసిటి, చైల్డ్ క్లబ్, కెరియర్ గైడెన్స్, హెల్ప్ డిస్కవరీ వాటిని గురించి వనపర్తి, పెబ్బేర్ ,సూగుర్, ఆమడబాకుల సెంటర్స్ ని సందర్శించడం జరిగింది. దీనిలో భాగంగా మాడల్ అంగన్వాడీలో ప్రీస్కూల్ యాక్టివిటీ, ప్రికాస్ట్, లోకాస్ట్ మెటీరియల్ ఉపయోగిస్తూ పిల్లలకు యాక్టివిటీస్ నేర్పించడం, ఆటపాటలతో విద్య పనితీరును పరిశీలించడం జరిగింది. సైన్స్ కిట్టు లో విద్యార్థులకు సైన్స్ ప్రయోగాలు టీచర్స్ కి ఇచ్చిన ట్రైనింగ్ పిల్లలకు ఎంతవరకు అర్థవంతంగా చెబుతున్నారో సైన్స్ కిట్టుల యొక్క ఉపయోగాలు ఏ విధంగా ఉన్నాయో చూడడం జరిగింది. భాగంగా కంప్యూటర్ బేసిక్స్, కంప్యూటర్ ని ఉపయోగించి పుస్తకంలో ఉన్న సారాంశాన్ని కంప్యూటర్లో డ్రాయింగ్ రూపంలో సులభంగా అర్థమయ్యే విధంగా ఉపయోగించిన విధానాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భనలో భాగంగా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వనపర్తి జిల్లా ప్రెసిడెంట్ చిన్నమ్మ థామస్ మాట్లాడుతూ ఐ ఎల్ పి ప్రోగ్రాం వలన వనపర్తి జిల్లాలో చాలావరకు పాఠశాలలు అంగన్వాడీలు ఉండే పిల్లలకు నాణ్యమైన విద్య అందుతుంది అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ ఎల్ పి ప్రోగ్రాం డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ మీనా థామస్, ఐ ఎల్ పి స్టాఫ్ శ్రీలక్ష్మి, అరుణ, జ్యోతి,కల్పన, రమాదేవి, రామకృష్ణ, మొగులయ్య, కరిష్మా, అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

Printed, Published & Owned by V. SAI KRISHNAREDDY, Printed at SAI KRISHNA PRINTERS, Door No. 7-7-86/1, Near Collector Chowk, Adilabad (T.S) 504001 Published at H.No. 1-2-125/1, Pithruchaya Nilayam, Shanti Nagar, Adilabad-504001 (T.S) Editor: V. SAI KRISHNA REDDY, RNINO. TELTEL/2012/44706, CELL:7073352171, Email: akshararekhadaily@gmail.com